సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 02 మే 2025

పేజీలు 13






**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** దేశంలోని జై సల్మీర్ తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా ప్రతి సంవత్సరం కరవు జిల్లా గానే రికార్డులకు ఎక్కుతోంది. ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలకు ఎంతో వ్యత్యాసం ఉంటుంది. అలాంటి వెనుకబడిన జిల్లా అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఆర్డిటి చేసిన కృషిని ఇక్కడి ప్రజలు ఎప్పుడూ గుర్తు చేసుకుంటూనే ఉంటారు. ఆర్డిటిని ఒక స్వచ్ఛంద సంస్థగా కాకుండా.. కష్టంలో కన్న తల్లిలా ఆదుకునే సొంత సంస్థగా భావిస్తారు. ప్రధాని మోడీజీ.. మిగిలిన స్వచ్ఛంద సంస్థలకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కు ఎంతో వ్యత్యాసం ఉంది. లక్షలాది ప్రజల హృదయాల్లో ఆర్డిటి నిలిచి ఉంది. అలాంటి సంస్థ మనుగడ ఇప్పుడు మీ చేతుల్లో ఉంది. దయవుంచి ఆర్డిటి సేవలు పూర్వ వైభవం సంతరించుకునేలా చేయడంతో పాటు మరింత వేగంగా విస్తరించేలా చేయాలంటూ ఆర్డిటి ద్వారా సేవలు పొందిన ప్రతి ఒక్కరి అభ్యర్థన. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్డిటి సేవలతో పాటు ఆ సంస్థ పట్ల ప్రజల్లో ఉన్న సెంటిమెంట్, అటాచ్మెంట్‌ని ప్రధాన



మంత్రి కి వివరించి ఆర్డిటి లైసెన్స్ పునరుద్ధరింప చేయాలని అనంతవాసుల విజ్ఞాపన.


వివరాలు మెయిన్ పేజీలో..


# ప్రధాని మోడీ జీ..
# అనంత ఘోషను ఆలకించండి..



**ఆర్డిటి అర్థ శతాబ్దపు**

- నిర్విరామ సేవలను కొనసాగింపజేయండి..
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకోవాలి..
- ఇది ఆర్టిటి సేవలు అందుకున్న ప్రతి ఒక్కరి అభ్యర్థన..







### పద్మభూషణుడికి
# పౌర సన్మాన సభ
## - స్థల పరిశీలన చేసిన ఎస్పీ రత్న...

**హిందూపురం, మేజర్ న్యూస్:** శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ కి పద్మభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా స్థానిక ఎంజీఎం మైదానం నందు ఈనెల 4 న బాలయ్య కి పౌర సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్థలాన్ని గురువారం జిల్లా ఎస్పీ రత్నా, డీఎస్పీ మహేష్, మునిసిపల్ చైర్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, సీఐలు రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, కరీం, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పరిశీలించడం జరిగింది.



### స్వర్ణ గ్రామాలుగా
# తీర్చిదిద్దాలి

02

- జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు రావాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్
- రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్
- బండమీదపల్లిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ.
- గ్రామస్తులతో సమావేశం నిర్వహించి.. ఎస్డబ్ల్యుపిసి షెడ్డును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ధర్మవరం ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి ఉంటూ...

ఆర్ఎస్ఎస్ నేపథ్యం.. పార్టీ కోసం జైలు జీవితం



# 'సత్య' మార్గంలో
# 'హరీశు'డు



- నమ్మకం, నిరంతర శ్రమే పెట్టుబడిగా ఎదుగుతూ...
- మంత్రి సత్య కుమార్ కార్యాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు సక్సెస్ ఫుల్ జర్నీ

క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక పోరాటాల స్ఫూర్తితో ఎదిగిన రాజకీయ నేత.. కగ్గోలు హరీష్ బాబు. వ్యక్తిత్వ.. సైద్ధాంతిక భావజా లం.. ప్రజల పట్ల దయాగుణం.. అన్నిటికీ మించి.. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు నమ్మకమైన నేస్తం. కష్టం, కన్నీటి విలువ ఆయనకు బాగా తెలుసు. బతుకంటే బాధ్యతే తప్ప.. భయం అంటే ఏమిటో తెలియదు. మంత్రి కార్యాలయ నియోజకవర్గ ఇన్చార్జి, వ్యక్తిగత సహాయకుడు, 'సత్య' మార్గంలో నడుస్తున్న 'కగ్గోలు హరీశ్ బాబు' జీవన ప్రస్థానంపై 'మేజర్ న్యూస్' స్పెషల్ ఫోకస్..


పేజీ 4

## విద్యుత్ శాఖలో ఘనంగా కార్మికుల దినోత్సవం



అనంతపురం మేజర్ న్యూస్ : నగరంలోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం తో పాటు పాతూరులో ఉన్న పవర్ ఆఫీస్‌లో గురువారం కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1104, ఐఎన్‌టియుసి వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జండాలను ఆవిష్కరించారు. కార్మికుల కోసం ప్రత్యేకంగా మేడే నిర్వహించుకోవడం గర్వకారణమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా కార్మికులు ఒకరికొకరు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ నాయకులు కంపెనీ అధ్యక్షులు ఏవి రమణ, జిల్లా అధ్యక్షుడు జిటి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎంఎస్ ముత్తు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్షావలి, కంపెనీ సభ్యుడు అక్రమ్ భాష, డివిజనల్ సెక్రెటరీ రవీంద్రారెడ్డి, డివిజనల్ అధ్యక్షులు పరమేష్, ఎం ఆర్ టి సెక్రెటరీ సిరాజుద్దీన్, రాబర్ట్, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పద్ధతిలో క్షయ నిర్ధారణ పరీక్షలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో గురువారం నూతన పద్ధతిలో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గతంలో గళ్ళ పరీక్ష లేదా ఎక్స్ రే విధానంలో క్షయ వ్యాధిని నిర్ధారణ చేసేవారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం నూతన పద్ధతి అమలులోకి వచ్చిందని సి వై టీవీ స్కిన్ టెస్ట్ ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ చేయవచ్చు అని సూచించారు. ఈ విధానంలో సూది మందును చర్మపు పొరలలో పంపి 48 గంటల్లో వచ్చే వాపు లేదా దద్దుర్లను బట్టి క్షయ వ్యాధిని నిర్ధారించవచ్చున ని డాక్టర్ పావని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ క్షయ వ్యాధిగ్రస్తులు తీసుకునే జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఎస్ టి ఎస్ కుళ్లాయమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బెలుగుప్పలో డిజిటల్ అసిస్టెంట్ పెన్షన్ డబ్బులతో పరార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బెలుగుప్ప-1 సచివాలయానికి చెందిన పంచాయతీ సెక్రెటరీ శివరంజని పెన్షన్లు పంపిణీకి డిజిటల్ అసిస్టెంట్ ఉపేంద్ర కు 61మంది లబ్ధిదారులకు పంపిణీ చేయమని రూ.2,76,000లు ఇవ్వగా, కేవలం ముగ్గురికి పెన్షన్లను పంపిణీ చేసి మిగిలిన రూ,2,58,000లను పంపిణీ చేయకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరార్ కావడంతో డిజిటల్ అసిస్టెంట్ ఉపేంద్రపై ఎంపీడీవో లక్ష్మీనారాయణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎంపీడీవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన స్టాండ్ ఏర్పాటు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పట్టణంలో 139వ మే డే సందర్భంగా



హనుమాన్ సర్కిల్ రైల్వే స్టేషన్ దగ్గర ఏఐటియుసి కార్మిక సంఘం అనుబంధమైన ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన స్టాండ్ ను ఏర్పాటు చేయడమైనది. మే డే సందర్భంగా ఆటో డ్రైవర్ యూనియన్ గుంతకల్లు ప్రధాన కార్యదర్శి శివ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్ యూనియన్ గౌరవాధ్యక్షులు దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ సందర్భంగా మేడే గురించి ఆటో డ్రైవర్లకు వివరించడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులంతా ఐక్యంగా ఉండాలని మన సమస్యలను మనమే పోరాటాల ద్వారా పరిష్కరించుకునే విధంగా ఉద్యమాలు కు సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ మేడే కార్యక్రమంలో ఆటో యూనియన్ ఆంజనేయులు రమేష్, అంజి, భాష ఆంజనేయులు, ఫక్రుద్దీన్ మొదలగువారు పాల్గొన్నారు.

# మే డే కార్మికుల దీక్షా దినం

### యుటిఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వరయ్య, ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని హమాలీ కార్యాలయం వద్ద సిఐటియు జెండాను యుటిఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వరయ్య మేడే సందర్భంగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వరయ్య ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం, శ్రామిక వర్గ హక్కులను సాదించడం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన చికాగో అమరవీరుల త్యాగ దినం మేడే. వర్గ దోపిడీ నుంచి విముక్తి కోసం తుదివరకు పోరాడడమే మేడే నిజమైన స్ఫూర్తి, ఈ ఏడాది మేడే నాటికి దేశంలో మేడే జరువుకుని 135 ఏళ్లు పూర్తవుతుంది. 1923లో అప్పటి మద్రాసు నగరంలో మే 1న కామ్రేడ్ ఎం సింగరవేలు ఎర్రజెండా ఎగురవేశారు. ప్రపంచంలో ఉద్యోగాల కోసం, వేతనాల కోసం, పని చేసే చోట భద్రతపై అనేక పోరాటాలు నేటికే కొనసాగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తన అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ సామాన్య పీడిత ప్రజలపై దుర్మార్గంగా దాడి చేస్తూ వారిని బానిసలుగా మార్చాలని చూస్తోంది. ఈ పరిణామాలు వారి యొక్క బలాన్ని దుర్భర స్థితిని సూచిస్తున్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం వారి యొక్క ఆటలను కొనసాగనివ్వకండా స్థానిక మద్దతుతో సంఘటితుగా పోరాటాలు చేయడం ద్వారా పెట్టుబడిదారీ ఎత్తుగడలను తిప్పి కొడుతున్నారు. ప్రజలలో పెరుగుతున్న బాధలపట్ల మోడీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడమేకాక, అనేక భారాలు వేస్తోంది. కార్మికుల పట్ల మతం ప్రకారం విడగట్టడమే సంబంధాలను లక్ష్యంగా పూర్తిగా ఉపాధి నిర్వీర్యం చేస్తున్నారు. పని ప్రదేశాల్లో ఎటువంటి హక్కులు లేకుండా దాదాపు బానిసలుగా మారుస్తున్నారు అదే సమయంలో ఇప్పుడు అమలులో ఉన్న అన్ని చట్టాలను నిర్వీర్యం చేసే పనిలో ఉన్నారు. లేబర్ కోర్డులో మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. ఈ మే డే నాడు దృఢ సంకల్పంతో కార్మిక వర్గం పోరాటం కొనసాగించేందుకు దీక్షా బూనాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బి కె భీమన్న హమాలీ అధ్యక్ష కార్యదర్శులు బి ఎస్ మరెన్న, వై. మల్లికార్జున స్థానిక నాయకులు చిన్న పాతన్న, వెంకటేశులు, తిప్పయ్య, జి. పెన్నోబులేష్, వై, మురళి, బి ఎస్ ఓబులేసు, చిన్న వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



రాప్తాడు మేజర్ న్యూస్ : జిల్లాలో గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలోని లాలాసాహెబ్ పల్లి వద్దనున్న చెరువులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్వయంగా గడ్డపార చేతబట్టి జిల్లా కలెక్టర్ ఉపాధి పనులు చేశారు. రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల పనులు చేయగలుగుతున్నారు, మంచినీరు ఇస్తున్నారా, నీడ ఏర్పాటు చేశారా, ఇతర వివరాలు, కూలీల సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. తదనంతరం రైతు సాధిక్ వలీ తోటలో ఫారంపాండ్ నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆ తరువాత గ్రామంలో రైతు బి.గోవిందు నిర్మించుకున్న పశువుల షెడ్డును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. 2.30 లక్షల రూపాయల అంచనాతో పశువుల షెడ్డును ఏర్పాటు చేయడం జరగగా, రైతుకు బహువార్షిక పశుగ్రాస క్షేత్రం (పెరీనియం ఫాడర్)ను ఇచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ చివరన ఏర్పాటు చేసిన పశువుల తొట్టెను తనిఖీ చేశారు. ఆ తరువాత గ్రామంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధించడంలో భాగంగా జిల్లాలోని గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా మార్చాలన్నారు. ఈరోజు రాప్తాడు నియోజకవర్గంలోని బండమీదపల్లిలో పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి అందించామన్నారు. గ్రామంలో పరిశుభ్రత ఇంకా మెరుగయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం మానివేయాలని, మురికినీరు వెళ్లేందుకు కాలువలు ఉండాలని, గ్రామం గురించి, మీ చుట్టుపక్కలవారి గురించి ప్రజలంతా ఆలోచించాలన్నారు. హార్టికల్చర్ లో మామిడి తోటల పెంపకాన్ని మరింత ఎక్కువ ప్రోత్సహిస్తామని, ఉపాధి హామీ కింద ఉద్యాన పంటల మొక్కలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా చిత్తూరు జిల్లాలో గోశాలలను ఏర్పాటు చేయగా, రెండవ స్థానంలో అనంతపురం జిల్లాలో 1,400 పైగా గోశాలలను ఏర్పాటు చేశామని, వాటిని ఇంకా ఎక్కువగా చేపడుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బండమీద పల్లి నుంచి లాలాసాహెబ్ పల్లి వరకు తారు రోడ్డు నిర్మించాలని, ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు గ్రామానికి రోడ్డు మంజూరు చేస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. చివరగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, డిఎల్డిఓ లాలితాబాయి, ఎంపిడిఓ విజయలక్ష్మి, డిఎల్పీఓ విజయ కుమార్, మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , సర్పంచ్ పద్మావతి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 కోట్ల నిధులతో చేపట్టే సర్వే పనుల తనిఖీ



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేస్తామని నియోజకవర్గంలోని నేమకల్లు గ్రామానికి వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీతో పనులు చేపట్టడానికి పట్టణంలోని పైతోట వద్ద సర్వే చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గురువారం డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం ఎస్.జీ.ఎస్. కల్సల్టెన్సీ సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. ఇందుకు సంబందించిన డీపీఆర్ ను సిద్ధం చేయాలని వారికి సూచించినట్లు ఆయన తెలిపారు. అలాగే వాటర్ ట్రీట్మెంట్ లాబొరేటరీ కొరకు నూతనంగా తెప్పించిన మిషనరీని తనిఖీ చేసి, ప్రతి రోజూ టెస్టింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈలు నరసింహులు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## 3న మండల సర్వసభ్య సమావేశం

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండల సర్వసభ్య సాధారణ సమావేశం ఈనెల 3వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండన్న గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జిల్లా ప్రాదేశిక, మండల ప్రాదేశిక సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు పంచాయితీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. అన్ని శాఖల మండలస్థాయి అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆయన ఆదేశించారు. అధికారులు గైర్హాజరు అయితే అలాంటి వారి పేర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని ఆయన హెచ్చరించారు.

## పుట్లూరు మండలంలో ఘనంగా మే డే కార్యక్రమం



పుట్లూరు, మేజర్ న్యూస్ : పుట్లూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 139వ మే డే సందర్భంగా ఎర్రజెండా ఆవిష్కరించి మేడే ని ఘనంగా నిర్వహించుకున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి డి. పెద్దయ్య తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మేడే కార్మికుల విజయం అన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ సందర్భంగా కార్మికులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, పెద్దన్న, ఓబుళపతి, బాలు, శివ, సూరి,శేషు, లక్ష్మీనారాయణ, బాలరంగప్ప, నారాయణ, బాలేఓ బులేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జేసీ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ రేష్మ పర్వీన్



తాడిపత్రి మేజర్ న్యూస్ : విజయ వాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ గా బుధవారం టిడిపి 27వ వార్డ్ కౌన్సిలర్ రేష్మ పర్వీన్ పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా రేష్మ పర్వీన్ గురు వారం తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్ యాత్రకు నిత్యము మీ సేవలు ఉపయోగపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా ఎన్టీఆర్ పింఛన్



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదల కళ్లలో ఎంతో అనందం కనిపిస్తుందని అసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు (చికెన్ శీనా) అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాలతో గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో పట్టణం గ్రామీణా ప్రాంతాల్లో నాయకులు ఆధికారులు గురువారం పింఛన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పట్టణంలో 22వార్డు లో కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకల్లో బాగంగా ప్రతి నేల 1వ తేదిన లబ్ధిదారులకు ఇంటింటికి వేల్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. **నెలకే కొత్త పింఛన్ మంజూరు :** ఇంటి యజమాని చనిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా మాకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ చోరవతో నెల గడవకనే కొత్త పించన్ మంజూరు చేసి తమ కుటుంబాన్ని అదుకున్నారని ఖాదుర్భీ అన్నారు. 22వ వార్డు కు చెందిన వలిబాషా చనిపోయిన విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోవడంతో అయన స్పందించి నేలకే కొత్త పించన్ మంజూరు కావడంతో వలిబాషా భార్యకు కొత్త పించన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుధాకర్ రెడ్డి, గోవిందు, బాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో ఘనంగా మేడే వేడుకలు



**అనంతపురం మేజర్ న్యూస్ :** మే డే ప్రపంచ కార్మికుల దిన వేడుకలను పురస్క రించుకొని ఏపీ ఎస్పీడీసీఎల్ అనంతపు రం సర్కిల్ లో ఏపీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ (ఏఐటీయూసీ) డిస్కం అదనపు ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలోని పవర్ హౌస్ కాంపౌండ్‌లో మేడే ఏఐటీయూసీ పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. మేడే స్ఫూర్తితో కార్మికు లంతా ఏకం కావాలన్నారు కార్మికులకు అత్యంత నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖను ప్రైవేటీకరణ ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు, విద్యుత్ మీటర్ లీడర్స్ అనంతపురం సర్కిల్ కార్యదర్శి సలీం భాష, ఔట్సోర్సింగ్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రామచంద్ర సంతోష్ తదితరులు పాల్గొన్నారు. గుత్తి డివిజన్‌లో మే డే స్ఫూర్తితో ఏఐటీయూసీ పతాకావిష్కరణ జరపటం జరిగింది. అధ్యక్షులు ఏ అక్బర్ కార్యదర్శి ఎస్ఎం భాష, ట్రెజరర్ హాజీ భాష, పాల్ ఖాదర్ బాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణదుర్గం డివిజన్ (ఏఐటీయూసీ) కార్యదర్శి డి.ఎం హనీఫ్ అధ్యక్షతన మే డే స్ఫూర్తితో (ఏఐటీయూసీ) పతాకాన్ని కామ్రేడ్ గోపాల్ చే పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం రమేష్ షమీం జిలాన్ .వన్నూరు స్వామి భూదెంసాబ్ .సలావుద్దీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎర్రజెండాను రెపరెపలాడించారు.



# ఉత్తమ ప్రైవేటు విద్యుత్తు కార్మికులను సన్మానించిన ఏఈ శంకర్ నాయక్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ ప్రైవేట్ కార్మికులు ప్రభుత్వం నుండి డబ్బు ఆశించకుండా రైతులకు నామమాత్రంగా తీసుకుంటూ సేవలు అందించిన కనేకల్ ప్రైవేట్ లైన్మెన్లు గంగలాపురం బసవరాజు ఇలియాజు మల్లీ నాగరాజు ఈ నలుగురికి ఉత్తమ పథకాలు అందించి సన్మానించారు. ఉరవకొండ ఏడి విద్యుత్ కార్యాలయం నందు గురువారం ఏడి భాస్కర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖకు సేవలందించిన ప్రైవేట్ లైన్ మాన్ లకు శాలువాగప్పి సేవా పథకం అందించారు. ఈ సందర్భంగా ఏఈ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి మండలంలోను ప్రైవేట్ లైన్ మ్యాన్ లు ప్రభుత్వం నుండి పైసా ఆశించకుండా విద్యుత్ డివిజన్ పరిధిలో గాలి వానలకు ఫోన్లు విరిగిపడడం తీగలు తెగిపడడం జరుగుతుంటాయి. వీటిని అమరచడంలో యధావిధిగా విద్యుత్ సరఫరా చేయడంలో ప్రైవేట్ లైన్ మ్యాన్ లు ఎంతగానో సహకరిస్తున్నారని కొనియాడారు. వీరి సేవలకు సన్మానించడం తప్ప ఏమీ ఇవ్వడం లేదన్నారు. కనేకల్ మండల వ్యాప్తంగా నలుగురికి ఉత్తమ ప్రైవేట్ లైన్మెన్లుగా గుర్తించి ఏడి భాస్కర్ ఆధ్వర్యంలో ఉత్తమ పథకం మరియు శాలబావేసి ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. మేడే సందర్భంగా నిజమైన సేవకు అర్హులైన కార్మికులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# కారు అదుపు తప్పి ముగ్గురికి గాయాలు






**పామిడి, మేజర్ న్యూస్:** మండలంలోని గజరాంపల్లి గ్రామం వద్ద 44వ జాతీయ రహ దారిపై గురువారం కారు అదుపుతప్పి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు... బెంగుళూరుకు చెందిన శశికుమార్, సువర్ణ, జయమ్మ మంత్రాలయం నుంచి బెంగుళూరుకు కారులో బయలుదేరారు. ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పడంతో కారులోని ముగ్గురు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను 108 సిబ్బంది ఈఎంటీ సుధాకర్, పైలెట్ సురేష్ కుమార్ టాహుటిన గుత్తి ప్రభు త్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ

## కొత్త పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,647 పెన్షన్లకు గాను 5188 పంపిణీ చేయడం జరిగిందని 91.87 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప తండాలో ధరమ్ సింగ్ నాయక్ కు పింఛన్ వస్తూ రెండు నెలల కిందట చనిపోవడం జరిగింది. అతని భార్యకు ఈనెల కొత్త పెన్షన్ మంజూరు అవడంతో ఈ పెన్షన్ ను టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున చేతులు ముందుగా పంపిణీ చేయడం జరిగింది.

# ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. గురువారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన ఎక్సైజ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని పలు రికార్డులను పరిశీలించారు. నాటు సారా నియంత్రణకు గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సరిహద్దు ప్రాంతంలో పటిష్టమైన నిఘా ఉంచి కర్ణాటక నుంచి వచ్చే అక్రమ మద్యం అమ్మకాలను నిరోధించాలని స్థానిక ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం విడపనకల్లు మండలం సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఎక్సైజ్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలని, అక్రమ మద్యం రవాణా పూర్తిగా నిరోధించాలని చెక్ పోస్ట్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి రామ్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జగనాథ్ రెడ్డి, స్థానిక ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, ఎస్సై పోతులయ్య పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీ సభకు తరలి వెళ్లిన మండల తెలుగు తమ్ముళ్లు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ అమరావతి పర్యటన సందర్భంగా మండలంలోని తెలుగు తమ్ముళ్లు గురువారం సభకు తరలి వెళ్లారు. ఈ నేపథ్యంలో మోడీ పర్యటన ఆంధ్రప్రదేశ్ పునర్వికాసానికి నాంది అని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దాసా నాయక్, డిప్యూటీ తాసిల్దార్ బసవ కుమార్, వీఆర్వోలు, తెదేప నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అమరావతికి బయలుదేరి వెళ్లారు.

# ఆటో చోదకులకు చట్టాలపై అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లు రోడ్డు నియంత్రణ నిబంధనలు పాటించి, పలుచట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ సివిల్ జడ్జి దుర్గా కళ్యాణి తెలిపారు. గురువారం న్యాయమూర్తి దుర్గా కళ్యాణి ఉరవకొండ అర్బన్ సీఐ మహానందితో కలిసి స్థానిక కోర్టు భవనంలో ఆటో డ్రైవర్లకు మోటారు వాహన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటో చోదకులు ప్రతి ఒక్కరు లైసెన్సులు కలిగి ఉండాలని గుర్తు చేశారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని, మద్యం సేవించి ఆటో నడప రాదని గుర్తు చేశారు. పోక్సో, మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోర్టుసిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పాల్తూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో గురువారం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి సహకారంతో బస్టాండ్ వద్ద ఉన్న సచివాలయం నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాలింగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్సిపి యువనేత వై భీమరెడ్డి పాల్గొని కంటి పరీక్షలు వృద్ధులకు, శిబిరంకు వచ్చిన వారికి బాగా చూడాలని వైద్యులకు సూచించారు. కర్నూలు, ప్రాంతానికి చెందిన సుశీల నేత్రాలయ సాయి ఎడ్యుకేషనల్ వైద్యులు పర్యవేక్షణలో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షల చికిత్సలు కోసం 150మంది దాకా వచ్చారు. ఇందులో 56మందిని కంటి ఆపరేషన్లు చేపించుకోవడానికి రెఫెర్ చేసారు. అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, పుండుకూర సుంకన్న, రామకృష్ణ, జె.వన్నూరస్వామి, మంజు, జంగల్ వన్నూరస్వామి, షబ్బీర్, చెట్లు వన్నూరస్వామి, రాజు, గురుస్వామి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పవర్ హౌస్‌లో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**అనంతపురం మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భముగా గురువారం అనంతపురము పవర్ హౌస్ కాంపౌండ్ ఐఎన్టియుసి అనుబంధ రెగ్యులర్ కాంట్రాక్టు కార్మిక యూనియన్లు అయిన ఏపీఎస్ ఈ ఈ యూ, ఏపీ ఎస్ ఈ సి సి డబ్ల్యూ యూ బి-2841 , ఆధ్వరంలో ఘనంగా మే డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎం.వి రాఘవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్మికుల ఐక్యతను చాటిచెపుతూ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలైన కాంట్రాక్టు కార్మికులకు సంస్థ ద్వారా నేరుగా వేతనం సమప్యలను పరిష్కరించాలని లేనియడల విద్యుత్ ఉద్యోగుల ఐక్యతతో భవిషత్‌లో జరిగే పరిణామాలకు యాజమాన్యం బాధ్యత వహిం చవలసి ఉంటుందని తెలియచేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంట్రాక్ట్ కార్మిక సంఘ ప్రధానకార్యదర్శి పుట్లూరు నాగార్జున మాట్లాడుతూ గత 3 దశాబ్దాలుగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఎన్నిసార్లు యాజమాన్యానికి ప్రభుత్వానికి విన్నవించిన ఇప్పటివరకు సమాన పనికి సమాన వేతనం అలాగే తెలంగాణా తరహా సంస్థలో విలీనం మరియు రెగ్యులరైజేషన్ చెయ్యడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర హర్ష, అల్లాబకాష్, ప్రహ్లాద, వెంకట రమణ, మంజునాథ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, లోకేష్, దాదా, మురళి, శంకర్, నాగరాజు, నాగేంద్ర మరియు కార్మికులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఉత్తీర్ణత..
## జిల్లా ఉప- రిజిస్ట్రార్ సత్కారం



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : రోజు జిల్లా ఉప-రిజిస్ట్రార్ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించడం ఒక గొప్ప విషయం. చదువులో విజయం సాధించిన పిల్లలను ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం నింపినట్లవుతుంది. పదో తరగతి అనేది విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు. ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది. ఎంతో కష్టపడి చదివి విజయం సాధించిన ఈ విద్యార్థులు నిజంగా అభినందనీయులు. ఉప-రిజిస్ట్రార్ స్వయంగా వచ్చి ఈ పిల్లలను సత్కరించడం వారిలోని ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుంది. వారి మాటలు ఈ విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయి. సమాజంలోని పెద్దలు తమను గుర్తించి ప్రోత్సహిస్తున్నారనే భావన వారిలో కలుగుతుంది. ఈ సందర్భంగా ఉప-రిజిస్ట్రార్ మాట్లాడుతూ, విద్యార్థుల యొక్క కృషిని మెచ్చుకున్నారు. భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, పట్టుదల కూడా ముఖ్యమని ఆయన సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు. తమ పిల్లల విజయాన్ని చూసి వారు ఎంతో సంతోషించారు. ఉప-రిజిస్ట్రార్ కి విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, పదో తరగతిలో విజయం సాధించి మంచి మార్కులు సాధించి నా విద్యార్థులందరికీ మా హృదయపూర్వక అభినందనలు. మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నాము. అని తెలిపారు ఉప-రిజిస్ట్రార్ ఈ మంచి కార్యక్రమం మరింత మంది విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలని సూచించారు.

## 550మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు విమాన యాత్ర చేయిస్తున్న ఎంఈఓ మల్లారెడ్డి



బెలుగుప్ప , మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో 550 మార్కులు పైగా తీసుకొచ్చిన విద్యార్థులను మండల విద్యాధికారి మల్లారెడ్డి గురువారం రాత్రి బెంగళూరు నుంచి హైదరాబాదుకు విమానయాత్ర కు విద్యార్థులను తీసుకోవడం జరుగుతుందన్నారు, అనంతరం ఎంఈఓ మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో చెప్పిన విధంగా 550 మార్కులు పైగా వచ్చిన విద్యార్థులకు విమాన యాత్ర చేయిస్తానని చెప్పిన విధంగా గురువారం విద్యార్థులు ఈశ్వరి, మధుశ్రీ, అర్చన, లావణ్య అలాగే ఎంఈఓ సొంత గ్రామమైన ఎర్రగుడి గ్రామానికి చెందిన విద్యార్థిని ఇందు గుత్తి ప్రభుత్వ పాఠశాలలో 584 మార్కులు తేవడంతో ఈ విద్యార్థులతో పాటు ఆ విద్యార్థిని కూడా విమాన యాత్రకు తీసుకు పోవడం జరుగుతుందని, గురువారం మధ్యాహ్నం కలెక్టర్ ఆఫీస్ నుండి బెంగళూరు వైహికల్ వెళ్లి బెంగళూరు నుండి 6 గంటలకు విమానం ఎక్కి 7:15 హైదరాబాదులో దిగుతామని అక్కడ కొన్ని ముఖ్యమైన ప్రదేశాలను చూసుకొని రాత్రికి అనంతపురం చేరుకుంటామని తెలిపారు.

# 'సత్య' మార్గంలో 'హరీశు'డు



శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి / ధర్మవరం, మేజర్ న్యూస్)

### సామాన్య కుటుంబం.. ఆర్ఎస్ఎస్ నేపథ్యం!

హరీశ్ బాబు స్వస్థలం కర్నూలు. 1972 డిసెంబర్ 27న జన్మించారు. తల్లిదండ్రులు కగ్గోలు సరస్వతి, కృష్ణయ్య. లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించే తండ్రి కష్టం చిన్నతనంలోనే హరీశ్ కు కన్నీళ్లు తెప్పించేది. ఆయనకు ముగ్గురు సోదరులు. ఇద్దరు కుమార్తెలూ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. 1978లో రాష్ట్రీయ స్వయంసేవక్ (ఆర్ ఎస్ ఎస్) సమితిలో చేరారు. నాటి నుంచి నేటిదాకా దాదాపు 47 సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బీజేవైఎం, బీజేపీ లలో వివిధ స్థాయిలలో నిస్వార్థ సేవకుడిగా శ్రమిస్తూ ఉండడం విశేషం. శివాజీ సహాయం శాఖ ముఖ్య శిక్షక్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 1987- 1992 మధ్యకాలంలో కర్నూలు నగర శాఖ ఏబీవీపీ ఉపాధ్యక్షులుగా, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పని చేశారు. డిగ్రీ కళాశాల స్టూడెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, చైర్మన్ గా కొనసాగారు. 1992 నుంచి 94 దాకా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా, 1994 - 96 మధ్య బిజెపి కర్నూలు నగర ప్రధాన కార్యదర్శిగా, 1999 వరకు బిజెపి ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2000 - 2003 మధ్య కర్నూలు అర్బన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గాను, 2006 - 2008 మధ్య బిజెపి కర్నూలు జిల్లా కన్వీనర్ గాను, 2015 నుంచి 2019 దాకా బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షుడిగాను, 2021లో బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. విశేష అనుభవం కలిగిన కార్యసాధకుడిగా ప్రజలకు, పార్టీ ప్రముఖులకు హరీశ్ మరింత దగ్గరయ్యారు. పలు జిల్లాలకు ఇన్చార్జిగా వ్యవహరించారు.



### చొరవ.. సాహసం.. చేరికలు

ఇటీవల ధర్మవరం నియోజక వర్గంలో వైసీపీ నుంచి వంద లాదిమంది నాయకులు, కార్యకర్తలు భారతీ య జనతా పార్టీలోకి చేరడం వెనుక ప్రధాన కారణం... హరీశ్‌బాబు చొరవ, ప్రజలకు, బాధితులకు ఆయన ఇస్తున్న భరోసానే అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### చివరి రక్తపు బొట్టు వరకూ సిల్క్ సిటీ అభివృద్ధి కోసమే :

ఒకప్పుడు 'ధర్మవరం' అంటేనే రాష్ట్ర, దేశ ప్రజలు భయపడేవారు. కొంతమంది ఫ్యాక్షనిస్టుల వల్ల ఈ ప్రాంతానికి చెడ్డ పేరు ఉండేది. ఆడపిల్లలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి.. వ్యాపారులు రాజకీయ దందాలతో బెంబేలెత్తిపోయేవారు. అలాంటి పరిస్థితుల నుంచి ధర్మవరాన్ని ప్రశాంతమైన నియోజకవర్గంగా మార్చాలన్నదే మా ఏకైక లక్ష్యం. కూటమి ప్రభుత్వ పాలనలో ఇప్పుడిప్పుడే ఇక్కడ శాంతియుత పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికీ వైసీపీ నాయకులు మేం చేస్తున్న అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పేరిట ఏర్పాటు చేసిన కాలనీ అభివృద్ధికి ఇటీవల ప్రభుత్వం రూ. 3 కోట్ల నిధులు కేటాయించింది. ఇటీవల రూ. 2 కోట్లతో అక్కడ రోడ్లు, డ్రైనేజీ వసతులు కల్పిస్తుంటే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తో పాటు, మున్సిపల్ చైర్ పర్సన్ అడ్డంకులు సృష్టించడం నిజంగా సిగ్గుచేటు. ఫ్యాక్షనిస్టుల చరిత్ర ఇక ముగిసింది. సిల్క్ సిటీలో 'కూటమి' నవ శకం ఆరంభమైంది. "సత్య"కాలం మళ్ళీ వచ్చింది. ఆడపిల్లలు స్వేచ్ఛగా తిరిగేలా... వ్యాపారులు నిర్భయంగా వ్యాపారాలు చేసుకునేలా.. విద్య, వైద్యం మొదలైన అన్ని రకాల సదుపాయాలు ప్రజలకు అందేలా.. ఎప్పటికప్పుడు మంత్రి సత్య కుమార్ చర్యలు తీసుకుంటు న్నారు. నాకు పదవీకాంక్ష లేదు. మంత్రి అడుగుజాడల్లో నడుస్తూ ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే నా ప్రధాన కర్తవ్యం. చిట్ట చివరి ఆశయం కూడా.



### 'కరసేవ' పోరాటం... 36 రోజుల జైలు జీవితం!

1990లో అయోధ్యలో జరిగే కరసేవకు హరీష్ బృందం బయలుదేరింది. దీంతో అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మూల ఎం సింగ్ యాదవ్ ప్రభుత్వం వారిపై లాఠీలు ఝళిపించింది. అంతేకాదు.. ఈ సంఘటనలో హరీశ్ 36 రోజుల పాటు జైలు జీవితం గడిపారు.

### మంత్రి సత్య కుమార్ విజయంలో కీలక పాత్ర

2024 ఎన్నికల్లో చివరి నిమిషంలో ధర్మవరం ఎమ్మెల్యే టికెట్ దక్కించుకు న్న సత్య కుమార్ యాదవ్ అనూహ్య విజయం సాధించారు. ఇందులో కీలక పాత్రధారి.. సూత్రధారిగా హరీశ నిలిచారనడం అతిశయోక్తి కాదు. మంత్రి ఆలోచనల ప్రతినిధిగా.. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు అందజేస్తున్నారు.



## దేహమే దేవాలయం అన్న నానుడిని ప్రవచించిన బసవతత్వాన్ని
## ... ప్రతి వీరశైవుడు అనుసరించాలి

**గౌరీ మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాములు**

**ఉరవకొండలో ఘనంగా బసవ జయంతి వేడుకలు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక వీరశైవ కళ్యాణ మండపం వేదికగా వీర శైవ సమాజం ప్రతినిధులు బసవశయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి జ్యోతి ప్రజ్వలన కావించారు. అనంతరం పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన భారతీయులకు నివాళులర్పించి నిమిషం పాటు మౌనం పాటించారు. అంతకుమునుపు గుంతకల్లు ప్రధాన రహదారి ఎదురు బసవన్న గుడి వద్ద నుంచి ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి, పాల్తూరు కలహాల మఠం చెన్న వీర శివాచార్య స్వాముల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ప్రదర్శన చేపట్టారు. తదుపరి ప్రత్యేకంగా అలంకరించిన బసవేశ్వరుని భారీ చిత్రపటాన్ని మహిళలు కలశాలతో, మేళ తాళాలు, భాజా బజంత్రీలు నడుమ గడియార స్తంభం, కవి మఠం మీదుగా వీరశైవ కళ్యాణ మంటపం వరకు ఊరేగించారు. బసవ జయంతి సందర్భంగా గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వామి బసవ తత్వ ప్రవచనం చేశారు. సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ విభేదాల నిర్మూలన, లింగ వివక్షతను వ్యతిరేకించడం లాంటి అభ్యుదయ భావాలు కలిగిన బసవేశ్వరుడు లింగాయత్ ధర్మాన్ని స్థాపించడం ద్వారా విశ్వ గురువుగా ఎదిగారని గుర్తు చేశారు. ఆయన ప్రవచనాలను పాటించడమే కాకుండా ప్రతి వీరశైవుడు వాటిని ఆదర్శంగా తీసుకొని జీవితాన్ని కొనసాగించాలని ప్రబోధించారు. ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి మాట్లాడుతూ శ్రమను మించిన సౌందర్యం లేదని, శివుడే సత్యం, శివుడే నిత్యం, శివుడే నిరాకారుడు, భక్తి కన్న సత్ప్రవర్తనే మిన్న అన్న ప్రవచనాలను బసవేశ్వరుడు ప్రవచించాడని ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని బాటలో కొనసాగాలని పిలుపునిచ్చారు. రూరల్ సీఐ చిన్న గౌస్ మాట్లాడుతూ వీరశైవులు అంటే మంచికి మారుపేరు అని తన సర్వీసులో వీరశైవులు ఎప్పుడు నేరానికి పాల్పడిన సంఘటనలు చూడలేదని, వారు శాంతి కాముకులని కొనియాడారు. ఉగ్రదాడులు జరిగిన నేపథ్యంలో కుల మత ప్రాంతీయ వర్గ విభేదాలను విడనాడి భారతీయులం దరూ కలిసికట్టుగా ఉండాలని ఆకాంక్షించారు. కథ అనంతరం పదో తరగతి పరీక్షలో తీర్ణులైన వీరశైవ సమాజం విద్యార్థులకు జ్ఞాపికలు, గుర్తింపు ధ్రువపత్రా లను అందజేశారు. మహా మంగళ హారతి నిర్వహించి, హాజరైన యావన్మందికి అన్నసంతర్పణ కావించారు. నియోజకవర్గ స్థాయి నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి బసవ జయంతిని విజయవంతం చేసినందుకు ప్రతి వీరశైవునికి వీరశైవ సమాజం తరపున ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వీరశైవ రాష్ట్ర నాయకులు పాల్తూర్ శశిధర్ గౌడ్, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి తనయుడు వై భీమిరెడ్డి, గౌరవ సలహాదారు దేశాయి గంగాధర్, కార్యదర్శి నిరంజన్ గౌడ్, చీకులగురికి బొజ్జప్ప, మఠం నందిని, కోశాధికారి దేశాయి వీరేష్, గంజికుంట జయేంద్ర రెడ్డి, కొనకొండ్ల బసవరాజు స్వామి, రాకెట్ల వీరేస్వామి, పి. సి ప్యాపిలి సత్యనారాయణ, మోపిడి చంద్రమౌళి, గంగవరం ప్రసాద్, ఉపాధ్యాయులు లోకేష్, జంగమ నాయకులు రుషింద్ర, ఉపాధ్యాయులు రాజేష్ వీరశైవ సమాజం పెద్దలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను రద్దు చేయాలి

**- మేడే సందర్భంగా అనంతలో 136 అడుగుల జెండాతో ర్యాలీ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కార్మికుల హక్కులను కాల రాసే చట్టాలను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలో ఏఐటియూసి ఆధ్వర్యంలో మెడికల్,మున్సిపల్,రైల్వే స్టేషన్ ఆటో యూనియన్, హమాలీ యూనియన్ స్టాండ్ ల వద్ద మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అనంతపురము మున్సిపల్ కార్యాలయం నుండి కృష్ణకళామందిర్ వరకూ 136 అడుగుల ఏఐటియుసి జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికులు పోరాడి ఎన్నో ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు అనుకూలంగా 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. 8గంటల పని విధానానికి స్వస్తి చెబుతూ 12 గంటల పని విధానాన్ని కేంద్రం తేవాలని చూస్తోందని ఆ పద్ధతి మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణుడు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,మధ్యాహ్న భోజన పథకం జిల్లా ప్రధాన కార్యదర్శి భాషా, పాల్గొన్నారు.

## ఘనంగా అశ్వర్థ రెడ్డి జన్మదిన వేడుకలు

**- మే డే సందర్భంగా కార్మికులకు దుస్తులు, స్వీట్లు పంపిణీ**



గోరంట్ల మేజర్ న్యూస్: గోరంట్ల గ్రామపంచాయతీ కార్మికుల కలిసి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మలసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ అశ్వర్థ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరేంద్ర కుమార్ సర్పంచ్ సరోజా నాగేనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడే దినోత్సవం రోజున అశ్వర్థ రెడ్డి జన్మదిన వేడుకలు రావడం ఎంతో ఆనంద దయాకమని అన్నారు, సర్పంచ్ సరోజ నాగేనాయక్ మాట్లాడుతూ ప్రజలకోసం ఎంతో శ్రమటోర్చి పని చేస్తున్న కార్మికులను గుర్తించి వారికి బట్టలు స్వీట్లు పంపిణీ చేయడం కార్మికుల కలసి జన్మదిన వేడుకలు నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అశ్వర్థ రెడ్డి మాట్లాడుతూ... సర్పంచ్ గా తాను నాలుగు సంవత్సరాలుపనిచేస్తున్నానని కార్మికుల కృషి సేవలు తనకు ఎంతో మనసును కదిలించాయన్నారు, వారి సేవలను గుర్తించి జన్మదిన రోజున తర్వాత సహాయంగా బట్టలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహులు, మనోహర్ మైనార్టీ యునరాయకుడు ఉమరఖాన్ నరసింహ మూర్తి రూషూా దేవుడు అనుమోలు హరి ప్రకాష్ చంద్ బాషా వేణుగోపాల్ ఇర్షాద్ హరీష్ రెడ్డి, నీలకంఠారెడ్డి, నరేంద్ర రాయల్,బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్ కుమార్,మండల అవినాష్, కార్తీక్, మణి శేఖర్ రెడ్డి,వెంకట రంగా రెడ్డి, నాగేంద్ర, అభిషేక్, హరి, లక్ష్మీ నరసు, తో పాటు మలసముద్రం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థకు అండగా ఉంటాం

**- ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో 56 సంవత్సరాలుగా ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థకు అన్ని విధాలు అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ తెలియజేశారని ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బందారు శంకర్ గురువారం తెలియజేశారు. గతంలోనే మందకృష్ణ మాదిగ జిల్లా పర్యటన సందర్భంగా ఆర్డిటి ప్రధాన కార్యాలయంలో సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ తో గంటపాటు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ పై చర్చించారన్నారు.ఇటీవల సంస్థ కార్యకలాపాలు కూడా నిలిచిపోయే విధంగా ఏర్పడిన పరిస్థితిని, జిల్లా ప్రజల ఆకాంక్షను మంద కృష్ణ మాదిగ కు జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ తరఫున వివరించామని తెలిపారు. త్వరలోనే ఆయన ఆర్ డిటీ కార్యాలయాన్ని ప్రత్యక్షంగా సందర్శిస్తారని బందారు శంకర్ తెలిపారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన మండల అధ్యక్షులు



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం హెచ్ సోదనపల్లి పంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను బిజెపి మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. ఉపాధిహామి శ్రామికులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా చల్లటి తాగు నీరు, మజ్జిగను ప్రభుత్వం పంపిణి చేస్తే ఎండ తీవ్రతకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలియజేశారు. అక్కడున్న ఫీల్డ్ అసిస్టెంట్ తో వారికి ఓఆర్ యస్ ప్యాకెట్స్ ని పంపిణి చేయించారు. భవిష్యత్తులో ఉపాధిహామీలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని వారికి తెలియజేశారు.

# పేదలకు నిమ్మల శ్రీధర్ సేవలు హర్షనీయం

**- మే డే వేడుకలో పాల్గొన్న సీఐ తహసీల్దార్ - నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో హమాలీలకు దుస్తులు, స్వీట్లు పంపిణీ**

**గోరంట్ల మేజర్ న్యూస్:** గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ యువత నాయకులు నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్వేదలకు చేస్తున్న సేవలు హర్షనియమని తహసిల్దార్ మారుతి ప్రసాద్ సీఐ శేఖర్ లు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ప్రపంచ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమం ముఖ్యం అతిథులు వీరు పాల్గొన్నారు ఈసందర్భంగా వీరి చేతులమీదుగా నిమ్మల శ్రీధర్ సహకారం తో హమాలీ కార్మికులకు దుస్తులు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయంలో మండల కన్వీనర్ సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక మేడే కార్యక్రమంలో భాగంగా మే డే శు భాకాంక్షలు తెలిపారు. అనంతరంతహసీల్దార్ మారుతీ మాట్లాడుచు కార్మికుల హక్కులను కాపాడు ఏర్పడినదే మేడే అని వారికీ చట్టపరమైన హక్కు లను కాపాడుకుందాం అని చట్టలపై అవగాహనా కల్పించవలసిన అసవరం ఉందన్నారు. మేడే గొప్పతనాన్ని కార్మికులు చేస్తున్న పని, త్యాగాలను కొనియాడారు. అదేవిధంగా కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఏ ఆపద వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాలని మండల అధికారులు కార్మిక సంఘం నాయకులకు సిఐ బోయశేఖర్ సూచించారు. అనంతరం హమాలీ కార్మికుల లకు బట్టలు స్వీట్లు



వారి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగేనాయక్ పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నీడిమామిడి బెల్లల చెరువు చంద్ర మనోహర్ నరసింహ మూర్తి ఇర్షాద్ రూషబాదేవుడు చంద్ హరి అనుమోలు గిరిధర్ గౌడ్, అజ్మతుల్లా, బాల కృష్ణ,నాగరాజు, వేణు జయరామ్ బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్ కుమార్,భాస్కర్ రెడ్డి,మహేంద్ర,నరేంద్ర రాయల్ ,హరితో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి..

**- మాజీ సీఎం వై ఎస్ జగన్, పార్లమెంటరీ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి లకు వినతి**

**- వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి**

మడకశిర, మేజర్ న్యూస్: తాడేపల్లి లోని వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యాలయంలో గురువారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్ఏ సమస్య ను ఆయన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి విన్నవించగా, ఈ విషయం పై ఆయన సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆనంద రంగారెడ్డి తెలిపారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి ని వారి నివాసంలో కలిసి ఆర్డిటి ప్రజలు అందిస్తున్న సేవలను ప్రస్తుతం ఎఫ్ సి ఆర్ ఎ విషయంలో తలెత్తిన సమస్యను వివరించి దీనికి సంబంధించిన వివరాలను ఆనంద రంగా రెడ్డి అందించినట్లు తెలిపారు. అనంతరం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ సభ్యులు పీవీ మిథున్ రెడ్డి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి పూర్తి వివరాలను అందించగా పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ఈ విషయంలో



నాకు సూచనలు ఇచ్చారని ఈ సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద రంగారెడ్డి తో పాటు విద్యార్థి నాయకులు నితిన్ రెడ్డి పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా మే డే

**మునిసిపల్ కార్మికులకు సత్కారం**

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మునిసిపల్ కార్యాలయం నందు జరిగిన మే డే కార్యక్రమంనకు మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమ దోపిడీ నుండి పని సమయం 8గంటలు మాత్రమే చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, వారికి అందవలసిన అలవెన్స్ లు అన్ని అందేందుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు మే డే అని తెలియజేశారు. అనంతరం మునిసిపల్ కార్మికులకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి, అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీశ్ కుమార్, ఎమ్మెల్సీ శోభన్ రెడ్డి, ఇంచార్జీ డిఈఈ. ఆనందరాజు, టిపిఎస్. అలివేలమ్మ, మున్సిపల్ అధికారులు, ఫిట్టర్లు మునిసిపల్ వర్కర్లు పాల్గొన్నారు.



## జాతీయ పోటీలకు ఎంపికైన పరిగి విద్యార్థినులు..

పరిగి మేజర్ న్యూస్: ఇటీవల హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్స్ బాలికల రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలు గుంటూరు జిల్లాలోని తెనాలి పట్టణం నందు ఏప్రిల్ 25,26 తేదీలలో జరిగాయి.ఈ పోటీలకు పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన ఏడుగురు విద్యార్థినులు హర్షవల్లి గంగమ్మ వర్షిత ప్రవల్లిక భవ్య రమ్య సౌమ్య ఎంపికయ్యారు. ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన హర్షవల్లి జాతీయ స్థాయికి ఎంపిక అయింది. 39వ సబ్ జూనియర్స్ జాతీయ హ్యాండ్బాల్ చాంపియన్షిప్ పోటీలు మైసూర్ లోని శ్రీరంగపట్నంలో జరుగుతున్నాయి. ఈ పోటీల్లో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము తరుపున హర్షవల్లి అనే క్రీడాకారిణి ఆడుతోంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజు పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.



# అర్హులందరికీ పెన్షన్ పంపిణీ చేయడమే లక్ష్యం

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అర్హులందరికీ పెన్షన్ పంపిణీ చేయడమే మా లక్ష్యము అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మే ఒకటవ తేదీన తెల్లవారుజామున నుండే పింఛన్లను పురపాలక అధికారులు, సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమిషనర్ పట్టణంలోని పలుచోట్ల పెన్షన్ పంపిణీలపై ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. అనంతరం కొంతమందికి నేరుగా మున్సిపల్ కమిషనరే పెన్షన్ పంపిణీ చేశామన్నారు. పట్టణంలో మొత్తం 18,001మందికి పెన్షన్ గాను 17,000 మందికి పెన్షన్లు పంపిణీ మా సిబ్బంది చేయడం జరిగిందన్నారు. పెన్షన్ యొక్క పలు రకాలలో రూ. 4000లు, రూ. 6000లు, రూ. 15000లు, రూ 10000ల చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. మొత్తం మీద 94.5 శాతము పెన్షన్ పంపిణీ నమోదు అయినట్టు వారు తెలిపారు. మరో రెండు రోజుల్లో పెన్షన్ తీసుకొని వారికి నేరుగా ఇంటి దగ్గరికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు తరలిరండి

**- ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్**





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలకు భక్తాదులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 4వ తేదీ నుండి 14వ తేదీ వరకు వివిధ కార్యక్రమాల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, ధర్మవరం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. నాలుగవ తేదీన ధ్వజారోహణం, ఐదవ తేదీన సూర్యప్రభ వాహనం, ఐదవ తేదీన చంద్రప్రభ వాహనం, ఆరవ తేదీన సర్వభూపాల వాహనం, ఆరవ తేదీన సింహ వాహనం, ఏడవ తేదీన కల్పవృక్ష వాహనం, హనుమ ద్వాహనం, 8వ తేదీ నా పల్లకి ఉత్సవం, కళ్యాణోత్సవం, 9వ తేదీన గరుడ ఉత్సవం, శేష వాహనం, గజ వాహనం, పదవ తేదీన మడుగుతేరు ( రథోత్సవం), బ్రహ్మరథోత్సవం, గజవాహనం, 11వ తేదీన అశ్వ వాహనం, 12వ తేదీన వసంతోత్సవం, చక్ర స్నానం, హంస వాహనం, 13వ తేదీన దేవతా ఉద్వాసన 14వ తేదీన పుష్పయాగం ఏకాంత సేవ అను కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల వేడుకలకు విరాళాలు అందించిన వారందరికీ కూడా వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**- సిఐటియు నాయకులు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో ధర్మవరం పట్టణంలో ప్రధాన రహదారుల ద్వారా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల భారీ ర్యాలీ ను ప్రపంచ కార్మిక దినోత్సవంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ర్యాలీ అనంతరం ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జేవీ రమణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జయచంద్ర రెడ్డి, జెవివి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, రైతు సంఘం నాయకులు పెద్దన్న, చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్ హెచ్ భాష, సిఐటియు నాయకులు అయుబ్ ఖాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి చంద్రకళ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఏం బాబు, ముకుంద, బొగ్గు నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో నిర్వహిస్తున్నామని ముఖ్యంగా అనేక వందలాది మంది ప్రాణాలు అర్పించి, జైలుకు వెళ్లి సాధించుకున్న ఎనిమిదిగంటల పని విధానానికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకొని వస్తున్నదని, కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్లుగా కుదిస్తున్నదని మండిపడ్డారు. ఈ చట్టాల వలన కార్మికుల హక్కులు కాలరాస్తున్నరని, కనీస వేతన చట్టం అమలయ్య పరిస్థితి ఉండదని, ఎనిమిది గంటల పని దినం ఉండదని, కార్మిక సమస్యల కోసం నిరంతర పోరాటాలు కొనసాగించాలని తెలిపారు. మే 20 తారీకున కార్మిక హక్కుల కోసం 4లేబర్ చట్టాలు రద్దు కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నామని పిలుపునిచ్చారు. ప్రతి కార్మికుడు ఆ సమ్మెలో పాల్గొనాలని కేంద్రం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొనివచ్చే విధంగా మన పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, హైదర్ వలీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీ ఓబులేసు, చెన్నకేశవులు, ప్రసాద్, పుల్లన్న, శ్రీరాములు, పెద్దక్క, అంగన్వాడి నాయకురాలు దీన, పోతక్క, సరస్వతి, సునీత, ప్రభుత్వ పాఠశాల నాయకులు నాగవేణి, లక్ష్మీదేవి, చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి, దస్తగిరి, అనిల్ తో పాటు దాదాపుగా 400మంది కార్మికులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో ప్రపంచ కార్మిక మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనాడు పని దినాలు 8గంటలసేపు కోసం కార్మికులు ఉద్యమాలు చేసి ఎంతో మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆనాడు చికాకు నగరంలో కార్మికులకు న్యాయం జరిగిందనీ, గుర్తుచుకొని ప్రపంచవ్యాప్తంగా మేడే ఒకటో తారీఖున మేడే కార్యక్రమం జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి వెంకటేష్, సురేష్, ఏఐటీయూసీ మండల పవర్లూమ్ కార్మికులు రామకృష్ణ, మహేష్, బాబు, మనోహర, శ్రీనివాసులు, శివ శంకర, సుకన్య, బూదిలి కమల్ భాష, మదన్ మోహన్, రామంజి, హరీష్, మంజునాథ్, మేస్త్రి సీన తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ధ్యాన యోగ ఎంతో అవసరం

**- అంజలి సౌభాగ్యవతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులకు ధ్యాన యోగా ఎంతో అవసరమని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమాలలో భాగంగా నాలుగవ రోజు విద్యార్థులకు ధ్యాన యోగ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ వివరించడం జరిగిందన్నారు. పిల్లలకు కథలు చెప్పడం చదివించడం జరిగిందన్నారు. తదుపరి విద్యార్థులకు ధ్యాన యోగ ను ప్రయోగాత్మకంగా నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి విద్యార్థులకు అవసరమైన వివరాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన వెన్నెల వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు కావలసిన అన్ని అంశాలపై ఈ శిక్షణా శిబిరాలు ఉంటాయని తెలిపారు. 33మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రాప్తాడు మేజర్ న్యూస్:** గత నెల రెండో తారీఖున రాప్తాడు చెందిన మాజీ జర్నలిస్ట్ జూటూరు నాగరాజు అనారోగ్యంతో మృతి చెందాడు. అతనితోపాటు 1998 బ్యాచ్ కి చెందిన తోటి విద్యార్థులు గురువారం ఉదయం నాగరాజు భార్య చంద్రకళకు రూ. 54, 000 ఆర్థిక సాయం చేశారు. కొండూరు మహేష్, బెల్లం నాగ, ముస్తూరు భూషణ, సురేష్, నాగరాజు, హరి, గంగాధర, సర్పంలు రమణారెడ్డి, శ్రీనాథ్ , పూజారి నాగ, నాగమణి, రాములమ్మ తదితరులు వెళ్లి ఆమెకు నగదును పంపిణీ చేశారు .

## అమరావతి పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరు తరలి రండి

**- కూటమి ప్రభుత్వ నాయకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గత ప్రభుత్వం మూడు ముక్కలాటతో కాలయాపన చేసి రాజధాని లేకుండా ప్రభుత్వాన్ని పాలన చేసినారు ఓటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగు కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోడీ 02.న వస్తున్న సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అమరావతి పునర్నిర్మాణ సభకు ప్రజలు, రైతులు రాష్ట్ర నలుమూలల నుండి స్వచ్ఛందంగా తరలి వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, సర్పంచి శ్రీనివాసులు, కురుబ కృష్ణమూర్తి, బాబుల్ రెడ్డి, సాయి ప్రసాద్, ప్రభంజన్ స్వామి, షమీ, చంద్రకాంతమ్మ, నారాయణ నాయక్, అంజే నాయక్, ఈ రాము, బోయ సోము, గోపి కృష్ణ, వడ్డీ లక్ష్మి, మల్లికార్జున, జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

## గూగూడులో 29 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండలం గూగూడు గ్రామంలో పేకాట ఆడుతున్న 29 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి నార్పల పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు శింగనమల సీఐ కౌలట్లయ్య,నార్పల ఎస్ఐ సాగర్ తెలియజేశారు. వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కొందరు నార్పల మండలం గూగూడులో వెలసిన శ్రీ కుళాయిస్వామి ముక్కుబడి కార్యక్రమంలో భాగంగా డిన్నర్ కు వచ్చిన కొందరు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం స్పెషల్ పార్టీ పోలీసులు,నార్పల పోలీసుల ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 29 మంది పేకాట రాయళ్లను అరెస్టు చేసి వారి వద్దనుండి 8,98,410 రూపాయల నగదు,28 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు

# వైయస్ జగన్‌ను కలిసిన మాజీ ఎంపీటీసీ పూల ప్రసాద్



శింగనమల,మేజర్ న్యూస్ : వైయస్సార్ సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ మంత్రి శింగనమల వైసిపి సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు శింగనమల మాజీ ఎంపీటీసీ పూల ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా పూల ప్రసాద్ మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో వైయస్సార్ సిపి అభివృద్ధి కోసం కృషి చేయాలని వైయస్ జగన్ ఆదేశించారని అదే విధంగా ఆయన మాటనే శిరోధార్యంగా పని చేస్తామని తెలియజేశారు. ముఖ్యంగా శింగనమల మండలంలో వైసిపి అభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు శైలజానాథ్ ఆధ్వర్యంలో ముందుకు వెళతామని తెలియజేశారు.

# కార్మికుల అభ్యున్నతికై మరిన్ని చట్టాలు రావాలి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : కార్మికుల అభ్యున్నతికై మరిన్ని చట్టాలు రావాలి కార్మిక దినోత్సవం సందర్భంగా పలువురు నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని మండల సిపిఐ, సిపిఎం, ఎఐటియుసి, రైతు సంఘం తదితర వామపక్ష నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమణ మాట్లాడుతూ కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వాలు మరిన్ని చట్టాలు తీసుకురావాలని తెలిపారు.ఎన్ పి కుంట సోలార్ హబ్ లో ప్రభుత్వాలు మారి నప్పుడు కార్మికులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని,వారికి ఉద్యోగ భద్రత కల్పించడం తో పాటు, పనికి తగ్గ వేతనం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూర్య నారాయణరెడ్డి, నాగిరెడ్డి, గంగులప్ప, ఆదిలక్ష్మమ్మ, గంగిరెడ్డి, సోమిరెడ్డి, నాగరాజు,గంగిశెట్టి,బీబీ,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కావమ్మ మారయ్య తిరణాల



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : నేటి నుంచి కావమ్మ, మారయ్య తిరుణాల మూడు రోజుల పాటు జరగనుంది. మండలంలోని కొత్త రోడ్డు సమీపంలో శ్రీ కావమ్మ మారయ్య తిరుణాల మహోత్సవం మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం గ్రామ దేవతలకు పూజా కార్యక్రమంతో తిరుణాల మహోత్సవం ప్రారంభమవుతుందని తెలిపారు. కోరిన కోరికలు తీర్చే కావమ్మ మారయ్య తిరునాళ్లకు అన్నమయ్య జిల్లా, చిత్తూరు జిల్లా, కడప జిల్లా నుంచి భక్తాదులు పాల్గొని అమ్మవారి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు.

# వైయస్సార్సీపి నియోజకవర్గ యూత్ అధ్యక్షులుగా కురుబ శేషాద్రి

## – మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులకు కృతజ్ఞతలు కురుబ శేషాద్రి



మడకశిర మేజర్ న్యూస్: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా చందకచర్ల గ్రామానికి చెందిన కురుబ శేషాద్రిని నియమించడంపై నియోజకవర్గ యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు కురుబ శేషాద్రి మాట్లాడుతూ, 2014 నుండి వైఎస్సార్సీపీ పార్టీలో పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాలను దగ్గరుండి నిర్వహిస్తూ వైఎస్సార్సీపీ నాయకుల మన్నన పొందిన నాకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులుగా నియమించడం సంతోషంగా ఉందన్నారు.. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త ఈరల కప్పకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీ కోసమే ఎల్లవేళలా కృషి చేస్తానని కురుబ శేషాద్రి తెలిపారు.

# కార్మికుల ఆత్మ బలిదానమే మే డే కార్మిక దినోత్సవం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పనిగంటలు, తమ న్యాయమైన హక్కుల సాధన కోసం కార్మికులు దశాబ్దాల పోరాటం, ఆత్మ బలిదానాలతో సాధించుకున్నది కార్మిక దినమైన మే డే అని పట్టణ సీఐ శివ రాముడు పేర్కొ న్నారు. అంతకు మునుపు సిపిఎం, సిఐటియు, ఆవాజ్ కమిటీ సభ్యులు ఆటో పెద్దన్న, మండల వెంకటేష్, బాబ్జాన్, అంగన్వాడి కార్యకర్తల రజియా తదితరులు ఆధ్వర్యంలో పట్టణ వీధులలో సిపిఎం జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్న త పాఠశాల వద్ద సిపిఎం పార్టీ జెండాను సిఐ శివ రాముడు ఆధ్వర్యంలో ఎగుర వేశారు. కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు, పట్టణంలో ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఎగురవేసి కార్మిక దినోత్సవ ప్రత్యేకతలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, తిప్పయ్య పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని సత్కరించిన జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ

గాండ్లపెంట, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశంలో గురువారం తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పి కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో గాండ్లపెంట మండలం ఎంపీటీసీలు తెగువ చూపి పోలీసుల దౌర్జన్య కాండ పై ఎదురు తిరిగి పార్టీ కోసం నిలబడ్డ ప్రతి ఒక్కరికి చేతులెత్తి నమస్కరిస్తున్నా అని పేరుపేరునా ప్రతి ఒక్కరిని పిలిచి అభినందించారు. ఒక్క సంవత్సరం కాలం లోనే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చెడ్డ పేరు తెచ్చుకుందని, తెలుగుదేశం పార్టీ నాయకులకు తప్ప సామాన్య ప్రజలకు ఒకింత న్యాయం కూడా చేయలేకపోయిం దని, కపట హామీల కూటమి ప్రభుత్వం పనితీరు ప్రతి ఒక్కరికి ఇప్పటికే అర్థమై ప్రతి ఒక్కరూ చీదరించుకునే పరిస్థి తి వచ్చిందని మాజీ సీఎం ప్రభుత్వాన్ని ఎండగట్టారు. ఈ సమావేశంలో కదిరి



నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్, గాండ్లపెంట మండలం ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, ఎంపీపీ గంగోజమ్మ, ఎంపీటీసీలు పామిడి కమ్మర్జహన్ బాలు, లక్ష్మీదేవి గోపాల్ నాయక్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ తాతం జగన్మోహన్, నాయ కులు గజ్జల లోకేష్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, ఓబులేసు, అత్తార్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులు మీదుగా గురువారం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 17 లక్షల 73 వేలు రూపాయల చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొంది లక్షలాది రూపాయలు వైద్య చికిత్సల ఖర్చు చేసుకొని ఆర్థికంగా చితికిపోయిన పలు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయ చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పేదలకు జబ్బు చేస్తే రోగం నయం చేసుకోవడానికి లక్షలాది రూపాయలు ఆస్పత్రులకు చెల్లించలేని పేదలకు ప్రభుత్వం అండగా ఉండి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని పేర్కొన్నారు. ఇంట్లో ఉన్న వారికి పెద్ద జబ్బు చేస్తే దాన్ని నయం చేసుకోవడానికి లక్షలాది రూపాయలు కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించే పరిస్థితి ఉన్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తోంది అన్నారు అంతే కాకుండా కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది లక్షలాది రూపాయలు వెచ్చించి తీవ్రంగా నష్టపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబాలకు ఒక విశ్వాసాన్ని నమ్మకాన్ని భరోసాను కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఆపదలో అండగా నిలుస్తున్న ఇలాంటి మంచి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ,ఇలాంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం పుట్టపర్తి వెంగళమ్మ చెరువు చెందిన బి చక్రవర్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 10 లక్షల రూపాయలు, బి గోపాల్ రూ.5 లక్షల 50 వేలు నల్లమాడ మండలం కుటాలపల్లికి చెందిన దుద్దుకుంట సోమశేఖర్ రెడ్డికి 2,13,406 ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు.

# ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అసాది గంగిశెట్టి నియామకంపై పలువురు హర్షం



నల్లమాడ, మేజర్ న్యూస్ :పుట్టపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దొన్నికోట గ్రామానికి చెందిన ఆసాది గంగిశెట్టి నీ నియమించడం పట్ల పలువురు వైస్సార్సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిల ఎంపిక చేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం నియోజకవర్గ కేంద్రం పుట్టపర్తికి తరలి వెళ్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గంగిశెట్టిని దుశ్శాలువ, పూల మాలలు వేసి నాయ కులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఆవుల కృష్ణయ్య



గార్లదిన్నె మేజర్ న్యూస్ : నూతనంగా ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన ముంటిమడుగు కేశవరెడ్డి ని గురువారం ఆయన నివాసంలో అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య పుష్పగుచ్చం అందచేసి ముంటి డిమడుగు కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గోసుల సుబ్బయ్య, యూనిట్ ఇంచార్జి వెంకటేష్,బాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి బడులు పేద చిన్నారుల జీవితానికి వెలుగులు

## – హిందూపురం డియస్పి మహేష్

హిందూపురం మేజర్ న్యూస్: – ఉచిత వేసవి బడులు పేద చిన్నారుల జీవితానికి వెలుగులు నింపుతాయని హిందూపురం డిఎస్పీ కె.వి. మహేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పట్టణంలోని త్యాగరాజ నగర్ లో వున్న మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు కె.సాయికళ , కె. మాళప్ప దంపతుల ఆద్వర్యములో శ్రీ వెంకటేశ్వర మిల్క్ డైరీ వ్యవస్థాపకులు కె.అరుణ సీ వి నాగరాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన 27 వ సం.పు ఉచిత వేసవి బడుల ప్రారంభోత్సావమునకు డిఎస్పీ మహేష్, వన్ టౌన్ సీఐ రాజగోపాల నాయుడు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వల గావించి ఉచిత వేసవి బడిని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు డిఎస్పీ, సిఐ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరము జరిగిన సభలో డిఎస్పీ మహేష్ మట్లాడుతూ చిన్నారులను పాఠశాలలో చేర్చే మునుపు క్రీడా మైదానాలు వున్నాయా? లేవా? అని పరిశీలన చేసిన తర్వాత ప్రవేశాలు చేయలని, చదువుతో పాటు క్రీడలలో కూడ



రాణించాలని అభిప్రాయ పడ్డారు. సిఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడు విద్యా వికాసానికి ఉచిత వేసవి బడులు చిన్నారులకు ఓ వరంగా ఉపయోగ పడుతున్నాయన్నారు. ముద్దిరెడ్డిపల్లి ఎసియన్ సిల్క్స్ అధినేతలు లక్ష్మీదేవి ఏసి నాగరాజు విద్యార్థులకు తీపి వంటకాలతో కూడిన భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం.సి. గంగాధర్, డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీధర్ గౌడ్, ఆర్మి చలపతి, మంచుమెలోడిస్ సింగర్ గాజుల శ్రీనివాసులు, ఆర్ వి మెలోడిస్ రాజు బృందం, సాయి రామాచంద్ర, మమత, శిరి, సాయి అరవింద్, డ్రాపౌట్ చిన్నారులు, వారి తల్లిదండ్రులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం 11వ వార్డు మోడల్ కాలనీలో వార్డు కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ బిజెపి రాష్ట్ర నాయకులు సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో పేద ప్రజల సంక్షేమమే మరియు వారి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ మరియు బీసీ కార్పొరేషన్ మరియు సోషల్ ఏజెన్సీ ఫర్ పీపుల్స్ ఎంప్లాయిమెంట్ వారి సహకారంతో మోడల్ కాలనీలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభివృద్ధిలోకి రావాలని తెలియజేశారు. ఇటువంటి గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టడానికి కారకులైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ బాలకృష్ణకు



మంత్రి సవితమ్మ కు మరియు సహకరించిన మెప్మా డిపార్ట్మెంట్ కి ట్రైనింగ్ సెంటర్ కోసం స్థలం కేటాయించిన శంకర్ స్వామి కి ప్రజల తరపున ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బిజెపి నాయకులు రమేష్ రెడ్డి మరియు వారి సతీమణి అంజలి రమేష్ రెడ్డి ఇరువురిది పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, చైర్మన్ సతీమణి రాధమ్మ, కౌన్సిలర్స్ నాగమణి, సునీతమ్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మహాలక్ష్మి, మెప్మా సంఘాల జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి,11వ వార్డు టిడిపి ఇంచార్జ్ అరుణమ్మ, సరస్వతి, చిలుమత్తూరు మండల అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, హసీనా, ఆర్ పి లు నాగలక్ష్మి, స్వప్న, అలివేలు, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి, ఉష, లక్ష్మీనారాయణ, శంకరమ్, శివప్ప, చౌడప్ప, నాగేష్, వినయ్, సాయి, గణేష్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# ఇంఛార్జ్ ఏఈని సస్పెండ్‌తోనే సరిపెడతారా..?

## – తమ డబ్బులు తమకు ఇవ్వకపోతే విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామంటున్న రైతన్నలు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల విద్యుత్ శాఖ ఇంఛార్జ్ ఏఈ విజయ్ కుమార్ ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్ తెలియజేశారు. శింగనమల మండలం చిన్నమట్లగొంది గ్రామానికి చెందిన రైతు ముక్కెర పెద్ద మునెప్ప రెండు వ్యవసాయ సర్వీసులు కోసం రైతునుండి ఏఈ విజయ్ కుమార్ రూ. 15 వేల నగదు,రూ.5 వేలు ఫోన్ పే చేయించుకున్నట్లు రుజువు కావడంతో జిల్లా ఎస్ఈ స్పదించి ఏఈ అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తున్నట్లు తెలియజేశారు.




### మా సొమ్ము ఇప్పించాలంటున్న రైతన్నలు..

శింగనమల మండల విద్యుత్ శాఖ ఇంఛార్జ్ ఏఈ విజయ్ కుమార్ ఒక ముక్కర పెద్ద మునెప్ప రైతు ఒకరితోనే కాదు ఏంతోమంది రైతులతో ఇష్టం వచ్చినట్లు ఇష్టం వచ్చినంత డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పాడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని నాగులగుడ్డం తాండా గ్రామానికి చెందిన పాతలోత అమర్ నాయక్ తో ఏఈ 5వేలు ఫోన్ ఫే చేయించుకోవడం జరిగింది. డబ్బులు తీసుకొని కూడా 14నెలల నుండి ట్రాన్స్ ఫారం ఏత్తకుండా తిప్పుకుంటునే వున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నమట్లగొంది గ్రామానికి చెందిన గాండ్ల లక్ష్మినారాయణ తనకు చెందిన పాత సర్వీస్ 89ని చిన్నమట్లగొంధి గ్రామంలో పునరుద్ధరించి కనెక్షన్ తిరిగి ఇవ్వడానికి 30వేలు డిమాండ్ చేయడంతో పాటు ఇప్పటికే పదివేలు ఏఈకి ముట్టచెప్పామనీ ఆరోపిస్తున్నారు. ఆనందరావు పేట గ్రామానికి చెందిన మరో రైతు కూడా ఏఈకి ఫోన్ ఫే ద్వారా 5వేలు పంపించానని పంపించి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవని ఆరోపణలు వస్తున్నాయి. అవినీతి అధికారిని విద్యుత్ శాఖ జిల్లా అధికారులు సస్పెండ్ చేసి పంపిస్తే రైతులు ఏఈకి ఇచ్చిన డబ్బులు ఏలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. సస్పెండ్ చేసి ఉన్నతాధికారుల చేతుల దులుపుకుంటే శింగనమల మండల వ్యాప్తంగా రైతన్నలు విద్యుత్ శాఖ ఏఈకి తమ పనులు నెరవేర్చాలని ఇచ్చిన డబ్బులు తిరిగి ఏలా వస్తాయని మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఏఈ ని సస్పెండ్ చేయడంతో పాటు ఏంతమంది రైతులతో ఎంత డబ్బులు వసూలు చేశారో పూర్తి విచారణ చేపట్టి నష్టపోయిన రైతన్నలు,అవినీతి అధికారి చేతిలో మోసపోయిన రైతులకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని బాధిత రైతులు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# శ్రమజీవుల స్వేదమే.. దేశానికి నిజమైన సంపద

## – ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్: మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నాయకులు ఏర్పాటు చేసిన మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మే డే ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ఒకే గొంతుకతో తమ హక్కుల కోసం పోరాడే వేదిక ఇదే అన్నారు. 1886లో అమెరికాలోని చికాగోలో జరిగిన హేమార్కెట్ సంఘటనను గుర్తు చేస్తుందన్నారు. ఇక్కడ కార్మికులు 8 గంటల పని కోసం,కార్మిక హక్కుల కోసం, సరైన వేతనం, మెరుగైన పని పరిస్థితులు,సామాజిక న్యాయం కోసం పోరాడినట్లు తెలిపారు. మే డే అనేది కేవలం సెలవు రోజు మాత్రమే కాదని, కార్మికుల సామాజిక, ఆర్థిక హక్కుల కోసం నిరంతరం కృషి చేయడానికి ఒక పిలుపు అన్నారు. మునిసిపాలిటీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 11 మంది కార్మికులు పదవి విరమణ చేశారని, వీరి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, చాలీచాలని జీతంతో జీవనం గడుపుతున్నామని సొంత ఇంటి కల నెరవేర్చాలంటూ ఎమ్మెల్యేని కోరగా 30 రోజుల్లో ప్రతి ఇల్లు లేని ప్రతి కార్మికునికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు మీద ఒక కాలనీ ఏర్పాటు చేస్తామని వీరికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి పట్టణ కార్యదర్శి డైమండ్ ఇర్ఫాన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి,మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు నాగరాజు సూరి, బాబు నాయక్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిత్రావతి సుందరీకరణ పనుల్లో ఈశ్వరమ్మ పాఠశాల విద్యార్థులు



పుట్టపర్తి క్రైమ్ న్యూస్:– శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో చిత్రావతి నది సుందరీకరణ పనుల్లో ఈశ్వరమ్మ పాఠశాల విద్యార్థులు తలమున కలయ్యారు. అందరినీ సేవించు అందరినీ ప్రేమించు అన్న సత్యసాయి సూక్తిని సార్థకం చేస్తూ వారం రోజుల నుంచి నదిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తూ పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను చాటుతున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ సత్య సాయి నడియాడిన ఈ ప్రాంతంలో చిత్రావతి నది స్నానమాచరించడానికి దేశ విదేశీ భక్తులు పరమ పవిత్రంగా భావిస్తుంటారని, చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారడంతో భక్తులు నీటిలోకి అడుగు పెట్టాలంటే ఆసక్తి చూపడం లేదన్నారు. వీలైనంతవరకు పుట్టపర్తి సమీపంలో అదీ పరివాహక ప్రాంతమంతా శుభ్రం చేయాలన్న సంకల్పంతో 31 మంది విద్యార్థులు ఏకమై చీపుర్లు చేతపట్టి చెత్తాచెదారం తొలగిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ 10 పవిత్రతను పరిశుభ్రతను కాపాడేందుకు ముందుకు రావాలని నది పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం వేయకూడదని పిలుపునిచ్చారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

## – ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గోవింద పురం గ్రామం లో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం దిశగా పరిపాలన సాగిస్తోందన్నారు. గురువారం మే డే సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా అధికారులు నాయకులతో కలిసి పింఛన్లను పంపిణీ చేశామన్నారు. వృద్ధులకు వితంతువులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్లను పంపిణీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎంగా చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ చంద్రప్ప, క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ కన్నా, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి,రామకృష్ణ, మాలింగప్ప, గోపి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# సేవ్ ఆర్డిటి నినాదంతో మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ

**-ఆర్డిటి, సంస్థ పైన బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్య తగదు. కాంగ్రెస్ పార్టీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** వెనుకబడిన రాయలసీమలో ని అనంతపురం జిల్లాలో కరువు రక్కసి కోరల్లో చిక్కుకొని అల్లాడుతున్నటువంటి ప్రజల్ని గత 60 సంవత్సరాలుగా ఈ జిల్లాలో వెనుకబడినటువంటి ఎస్టీ ఎస్సీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాలకు అభ్యున్నతి కొరకు నాడు విన్సెంట్ ఫెర్రర్, విద్య, వైద్యం, పేదలకు ఇల్లు, రైతులకు వ్యవసాయానికి అణువుగా వర్షపు నీటి కుంటలు కట్టి, రైతు అభ్యున్నతికి బాటలు వేసిన గొప్ప సమస్త ఆర్డి టీ, సంస్థ అలాంటి సంస్థను ఈరోజు కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో ఆర్డిటి సంస్థకు ఏవైతే నిధులు రావాల్సిన ఉన్నవో అవన్నీ దారి మళ్లించే కార్యక్రమం భాగంగా గురువారం ఆర్డిటి సంస్థను ఇబ్బంది పెట్టాలని చూస్తోంది , దీని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తూ, ఆర్డిటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి, సేవ్ ఆర్డిటి, సేవ్ అనంత అనే నినాదంతో ఆయన్ని కొనియాడారు.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా అనంతపురం జిల్లా అధ్యక్షులు వై మసూదన్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సాకే శంకర్, జిల్లా నాయకులు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీలు విద్యార్థి సంఘాల నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

## కేసన ధర్మయుద్ధం

# విజయవంతం

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు**

**సమగ్ర కుల గణన జరుపుతామన్న కేంద్రం నిర్ణయం పట్ల హర్షం**

**ప్రధాని మోదీ, బీసీ నేత కేసన చిత్రపటాలకు పాలాభిషేకం**

**సంబరాలు జరుపుకున్న బీసీ నేతలు**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** కుల గణన జరిపించడం ద్వారా సామాజిక న్యాయాన్ని గెలిపించేందుకు, ధర్మ యుద్ధం చేసిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఎట్టకేలకు నేటితో విజయం సాధించారని సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు కొనియాడారు. జన గణనతో పాటే సమగ్ర కుల గణన జరుపుతామంటూ కేంద్ర మంత్రి మండలి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గురువారం సంఘం కార్యాలయంలో ప్రధాని మోదీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. 1931 తర్వాత ఈ దేశంలో కుల గణన జరగలేదని, బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక దశాబ్దాలుగా "జన గణనతో పాటే సమగ్ర కులగణన" జరపాలని సంఘం అధ్యక్షులు కేసన నేతృత్వంలో అనేకసార్లు అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు, చట్టసభల సభ్యులకు, ప్రభుత్వ అధినేతలకు విజ్ఞాపన పత్రాలను అందజేశారన్నారు. దేశాభివృద్ధికి పట్టు కొమ్మలుగా.. ఉత్పత్తి కులాలుగా.. శ్రామిక వర్గంగా ఉన్న బీసీల సాధికారతకు కులగణన చేయడం అత్యంత కీలకంగా భావించి, శంకరరావు నేతృత్వంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు.. ఉద్యమాలు నిర్వహించామన్నారు. తాజాగా ఏప్రిల్ 27న ఇదే అంశంపై విజయవాడలో జరిగిన మహా ర్యాలీని పోలీసులు భగ్నం చేసి.. తమ అధినేత కేసన శంకరరావును వృద్ధుడనే కనికరం కూడా లేకుండా, బలవంతంగా రోడ్డుపై ఈడ్చుకుంటూ.. పోలీసు వ్యాన్‌లో విసిరేసి, పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం దుర్మార్గమన్నారు. ఇంత కర్కశంగా వ్యవహరించిన ఆంధ్ర పోలీసుల చర్యకు "కుక్క కాటుకు చెప్పు దెబ్బ"గా కేంద్ర ప్రభుత్వం తమ ప్రధాన డిమాండును ఆమోదించడం సంతోషదాయకమన్నారు. అంతేగాక కాంగ్రెస్ కంటే మెరుగ్గా కులగణనను నిష్పాక్షికంగా జరిపించి ఓబీసీలకు సామాజిక న్యాయాన్ని అందిస్తామంటున్న కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సురేంద్ర గౌడ్, డీకే రామలింగం, విష్ణువర్ధన్ గౌడ్, కేశవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీనియర్ సివిల్ జడ్జిగా టీ వెంకటేశ్వర్లు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నూతన సీనియర్ సివిల్ జడ్జిగా డి వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీరు రేపల్లె నుండి బదిలీగా ధర్మవరం కోర్టుకు రావడం జరిగింది. గతంలో ఉన్న జడ్జి గీతావని నెల్లూరు జిల్లా కావలి కోర్టుకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కక్షిదారులకు, న్యాయవాదులకు, పోలీసులకు చట్టపరంగా, న్యాయమంది స్వామని తెలిపారు. తదుపరి న్యాయవాదులు, బార్ అసోసియేషన్ కమిటీ, కోర్టు సిబ్బంది నూతన జడ్జికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోడీ పర్యటనకు తరలిన కూటమి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం సందర్భంగా కూటమి నాయకులు అమరావతి తరలివెళ్లారు. అమరావతిలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖమంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల నుంచి 5 బస్సులలో కూటమి నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అమరావతి పునరనిర్మాణం చేయాలనీ ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు కంకల్పించా ప్రధాని నరేంద్ర మోడీ సంహరించడం ఆనందమన్నారు. ప్రధానమంత్రి మోడీ జిందాబాద్ ముఖ్య మంత్రి చంద్రబాబు జిందాబాద్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి, మండల కన్వీనర్ సోమశేఖర్, సర్పంచ్ సరోజ నాగేనాయక్ పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నీడిమామిడి నిమ్మల శ్రీధర్, రమణ, భాస్కర్ రెడ్డి, బెల్లల చెరువు చంద్ర చంద్ర, మనోహర్, మూర్తి, హరీష్ రెడ్డి, గిరి, అజంతుల్లా, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయుడి జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ఇస్లాపురం గ్రామంలో గురువారం సీనియర్ పాత్రికేయుడు పోతులయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఈ జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. పట్టణ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పని చేసే పాత్రికేయుల సేవలు మరవలేనివని, పెనుకొండ మండలంలో ఎన్నో సమస్యలను పోతులయ్య తన పత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరించారన్నారు. సీనియర్ తేదేపా నాయకుడు క్రిష్ణమూర్తి మాట్లాడుతు తన వృత్తితో పాటు సమాజ సేవలో పోతులయ్య అతని మిత్రుడు క్రిష్టప్ప ముందుంటారని, ఎ నియోజకవర్గమైన సరే సమస్యలు ఉన్న వెంటనే అక్కడికి వెళ్ళేవారని, సమాజ సేవలో నిమగ్నం అవ్వడం అంత ఆషామాషి విషయం కాదన్నారు. బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ మాట్లాడూతు కులం మతం అనే భేదం లేకుండా పోతులయ్య సమాజానికి ఎంతో సహకారం అందించారని, పాత్రికేయుడిగ 20వ సంవత్సరంలోకి అడుగు పెడుతు తన జీవితంలో 58వ జన్మదినం చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. అతిథుల మధ్య పోతులయ్య దంపతులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అతిథులకు విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ నరసింహులు, కౌన్సలర్లు సద్దాం, శ్రీరాములు, జనసేన నాయకులు నాగరాజ్, పాత్రికేయులు, బంధు మిత్రులు తదితర నాయకులు హాజరయ్యారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో సిఐటియూ, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. గోరంట్ల మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్ద సిపిఎం కాలనీ నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసి అంజనేయులు పూజా కార్యక్రమాలతో ప్రారంభించి ఇళ్ల స్థలాల సాధన కమిటీ సభ్యులు అచ్చమ్మ, వెంకట లక్ష్మమ్మ ఇరువురు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత మాట్లాడుతూ కార్మికులు బానిసత్వ విముక్తి, కార్మిక హక్కుల సాధన కోసం జరిగిన సమరశీల పోరాటంలో కార్మికులు కార్మిక నాయకులు తృణప్రాయంగా ప్రాణాలర్పించి స్ఫూర్తిదాయకమైన పోరాటం నిర్వహించారు. వారి త్యాగాల ఫలితం నేడు కార్మికుల హక్కులు, చట్టాలు, కనీస వేతనాలు, 8గంటల పని విధానం, నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి, 8 గంటల పని విధానాన్ని కనుమరుగు చేస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయన్నారు. అందులో భాగమే 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం, రైతుల పంటలకు కనీసం మద్దతు ధరఇవ్వకపోవడం, గ్రామీణ వ్యవసాయ కూలీలకు చేత నిండా పని ఇవ్వకపోవడం వంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వాల అవలంబిస్తున్నాయన్నారు. నేటి కార్మిక వర్గ శ్రమజీవులు, కర్షకులు కార్మిక చట్టాలు హక్కుల రక్షణ కోసం మే డే స్ఫూర్తితో మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. రైతుల పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వాలన్నారు. వ్యవసాయ కూలీ కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అదేవిధంగా గోరంట్ల మండల కేంద్రంలో బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాబాజాన్, మహబూబ్ బాషా ల అధ్యక్షతన సిఐటియూ పతాకావిష్కరణ ముద్దల వెంకటరమణప్ప నిర్వహించారు. ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు పాల్గొన్నారు గోరంట్ల గ్రామ పంచాయతీ కార్మికులు పంచాయతీ కాంప్లెక్స్ నందు సుధాకర్ అధ్యక్షతన పంచాయతీ కార్మికులు పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు అంజలి, నంజుండప్ప, బాబా, భాస్కర్, రత్నమ్మ , ప్యారీమా, వెంకటమ్మ, రామాంజినమ్మ, గంగమ్మ, లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్మికుల దినోత్సవం

**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం కేంద్రంలో మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు అనుబంధం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చంద్రకళ అధ్యక్షత వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ మాట్లాడుతూ దేశాన్ని ముందుండి నడిపిస్తున్న కార్మిక కృషిని కష్టాన్ని గుర్తించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటల పని విధానం ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల ప్రాణ త్యాగాలు చేసిన తరువాతనే ఎనిమిది గంటల పని విధానం అమలు కావడం జరిగినది. 150 సంవత్సరాల కిందట పెట్టుబడిదారులు 18 గంటల పని విధానాన్ని అమలుచేసి కార్మికుల కష్టాన్ని శ్రమని చెమట నీ సొమ్ము చేసుకొని అందలమెక్కడం జరుగుతున్నది కార్మికులు మాత్రం పుట గడవడానికి కుటుంబాలకి దూరమవుతూ శ్రమ దోపిడీకి గురి కావడం జరుగుతున్నది. కార్మికులందరూ ఐక్యత పోరాటం చేసి తమ ప్రాణాలు పోగొట్టుకొని సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని ఇప్పుడు పోరాటాల ద్వారా సాధించుకున్న పాత లేబర్ కోడ్లను రద్దుచేసి కేవలం మరల నాలుగు లేబర్ కోడ్ల ద్వారా కేంద్ర ప్రభుత్వాలు 14గంటల పని విధానాన్ని అమలులోకి తేవడం జరుగుతున్నది. రాజ్యాంగ నిబంధనలను కొట్టివేస్తూ రాజ్యాంగాన్ని మార్చేసి 44 లేబర్ కోడ్లలుగా ఉన్న చట్టాన్ని నాలుగు లేబర్ కుదించడం దుర్మార్గమైనటువంటి చర్యలు అన్ని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్లలను విధానం అంబానీ, ఆదాని లాంటి వాళ్ళకి అందలం ఎక్కించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి తప్ప కార్మికుల కష్టాన్ని గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం కావడం



జరుగుతున్నది. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆశ వర్కర్స్ కార్మికుల జీతం పెంచి పని భారం తగ్గించాలని తెలియజేస్తున్నాము. మతాలు వేరైనా కులాలు వేరైనా కష్టపడి పని చేసే శ్రామికులందరూ ఒక్కటే అని తెలియజేసి అందరూ కలిసి చేసుకునే పండుగ మే డే దినోత్సవం దేశమంతటా చేసుకుంటున్న కార్మికుల పండుగ మేడే కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా గుర్తించి శ్రమకు తగ్గ జీతం ఇవ్వాలని పని భారం తగ్గిస్తూ మహిళల పట్ల హత్యాచారము వేధింపులు హత్యలు చేస్తున్నటువంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని మహిళలకు రక్షణగా ప్రభుత్వాలు నడుచుకోవాలని కార్మికుల శ్రమ నీ కష్టాన్ని గుర్తించాలని పెట్టుబడిదారుల కాకుండా కార్మికులకు అండగా ఉండాలని తెలియజేస్తున్నాము, లేని పక్షాన కార్మికులందరూ ఐక్యత పోరాటానికి సంసిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మంజుల వాణి, రాధా, సరోజ, అరుణ, ప్రియాంక, మారెక్క, సావిత్రి, సుశీలమ్మ, కామాక్షి, మంజుల, మరియ్యమ్మ, అనసూయ, శ్వేత, కవిత, మరియు ఆశా వర్కర్లు భాగ్యమ్మ వేదవతి పార్వతి బాయ్, సిరివెన్నెల, వేగము మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డిటి సెట్ కొనసాగేలా ప్రభుత్వం చొరవ చూపాలి

## ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నందు డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆర్డిటి సంస్థకు విదేశాల నుంచి వచ్చే నిధుల ఖాతాను కేంద్ర ప్రభుత్వం ఆపివేయడంతో పేద ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఆర్ డి టి సెట్ ఆగిపోయిందని, ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ఖాతాను కేంద్రంతో సంప్రదించి ఖాతాను పునరుద్ధరించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నందు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఐటిఐ కళాశాల ఎదుట ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ఖాతా సీజ్ చేయడానికి నివసిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదు దశాబ్దాలుగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలతో పాటు ఎన్నో సామాజిక సేవలు అందించడంలో ట్రస్టు అలుపెరగకుండా సేవలందిస్తుందని గుర్తు చేశారు. ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నత చదువుకు పునాది వేసిన సంస్థగా దేశమంతా గుర్తింపు పొందిందని తెలిపారు. జిల్లాలో ఆర్డిటి సెట్, ఇతర పరీక్షల ద్వారా వెనుకబడిన విద్యార్థులకు, తల్లిదండ్రులను విద్యార్థులకు సంస్థ సొంత నిధులు వెచ్చించి వారి ఉన్నత చదువులకు తోడ్పాటు అందించి వారిని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దినట్లు కొనియాడారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ ఖాతాను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టి ఆర్ డి టి సంస్థను కాపాడుకుంటామని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నందు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ఉపాధ్యాయులు తరుణ్, విద్యార్థి నాయకులు ఎర్రి స్వామి, విజయ్, అనిల్, కృష్ణ, వంశీ, శివ, అశోక్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు గుర్తింపు... వైకాపా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా నీలం భాస్కర్



**సింగనమల, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుని గా బుక్కరాయస ముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్ నియమితుల య్యారు. పార్టీలో ఆయన శ్రమించిన దానికి ఈ విధంగా పదవితో గుర్తించడంపై ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి సూచన మేరకు అనంతపురం జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షు లుగా నీలం భాస్కర్ ని నియమించడమైనది. ఈ సందర్భంగా జడ్పిటిసి నీలం భాస్కర్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకు న్నారు. సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి సాకే శైలజనాథ్ కి, ఆలూరు సాంబశివ రెడ్డి కి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మకి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నా తోటి కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రుణపడి ఉంటానని తెలియజేశారు.

# కార్మికుల వెట్టి చాకిరి నశించాలి

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## సిఐటియు జిల్లా సభ్యులు నాగరాజ్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వము కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ నామమాత్రపు జీతాలు ఇస్తుందని సిఐటియు జిల్లా సభ్యులు కోరి నాగరాజు అన్నారు. మేడే సందర్భంగా స్థానిక బస్టాండ్ ఎదురుగా గల ఆటో స్టాండ్ నందు మేడే జెండా ఎగరవేశారు. అలాగే అంగనవాడి ఐదో సెంటర్ నందు మే డే సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సభ్యులు కోరి నాగరాజు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటూ ఈ ప్రభుత్వాలు శ్రామికులకు శ్రమకు తగ్గట్టు ఫలితం దక్కటం లేదన్నారు. కనీసం ఉద్యోగ భద్రత కూడా కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. ప్రభుత్వ నుంచి వచ్చే ఏ పనినైనా అంగనవాడి సిబ్బందికి అప్పజెప్పుతో శ్రమను దోచుకుంటున్నారే కానీ వారికి తగిన జీతాలు అందించడం లేదన్నారు. శ్రామికులంతా ఏకమై కలిసి కట్టుగా పోరాడినప్పుడే ఏదైనా సాధించవచ్చును అన్నారు. మేడే సందర్భంగా పోరాడిన అమరవీరులను స్మరించే కొంటూ మేడే సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక బస్టాండ్ నందు ఆటో స్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్మిక జెండాను సిపిఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగరాజు చేతుల మీదుగా ఎగరవేశారు.

# డిజిటల్ అసిస్టెంట్ పెన్షన్ డబ్బులతో పరార్ - జనసేన సీరియస్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప-1 సచివాలయానికి చెందిన డిజిటల్ అసిస్టెంట్ ఉపేంద్ర ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును 2,58,000 రూపాయలను తీసుకొని పరార్ అవ్వడంపై జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాశంశెట్టి సుధీర్ సీరియస్ అయ్యారు. డిస్టల్ అసిస్టెంట్ ఉపేంద్రపై ఎంపీడీవో లక్ష్మీనారాయణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్ ఉపేంద్ర సొంత సమస్యల వల్ల ఇలా చేశాడా, లేదా పెన్షన్ డబ్బును కాజేయడానికి ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డడా అనేది తెలియాల్సివుందని ఏదేమైనా కూటమి ప్రభుత్వం ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే కూటమి ప్రభుత్వం సహించదని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని బెళుగుప్ప మండల అధ్యక్షుడు సుధీర్ తెలిపారు.

# సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని సన్మానించిన కనేకల్ వైసిపి నాయకులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని జిల్లా వాణిజ్య విభాగం జాయింట్ సెక్రెటరీ ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి మరియు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రచ్చుమర్రి హల్లి నాగరాజు రాయదుర్గం వైసిపి పార్టీ కార్యాలయం నందు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి రచ్చుమర్రి హోల్లి నాగరాజు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి జిల్లా స్థాయి పదవులు కల్పించినందుకు మెట్టు గోవింద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. పార్టీకి ఎల్లప్పుడు కృషి చేస్తానని పార్టీ బలోపేతం చేస్తామని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సేవలు చేస్తామని రాబోవు స్థానిక ఎన్నికల్లో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి, మారెన్న, కనేకల్ మండలం కన్వీనర్ పాటిల్, బ్రహ్మానంద రెడ్డి, ఆది, సద్గురు జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి బెలుగుప్ప నుండి విజయవాడకు బస్సు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అమరావతి పునర్నిర్మాణ మే 2న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని కార్యక్రమం నిర్వహిస్తారని ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి బెలుగుప్ప మండలం నుంచి ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు మరియు మేట్స్ విజయవాడకు ఏర్పాటు చేసిన బస్సులో ఎంపీడీవో కార్యాలయం నుండి తరలివెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీవో మురళి కృష్ణ, ఏపిఎం సురేఖ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్లు, జయరాం, సాయి, ప్రకాష్ మరియు మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ హమాలి యూనియన్ అద్వర్యంలో గురువారం టామోట మార్కెట్ అంబేద్కర్ సర్కిల్ నందు నాయకులు రామాంజి, మల్లికార్జున అద్యక్షతన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత కార్మికులు 44మంది ఉన్నట్లు యూనియన్లు గుర్తించాయ న్నారు. వారిందరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించాలని కార్మికులకు సంబంధించిన నాలుగు చట్టాలను రద్దు చేయాలన్నారు. కార్మికులు చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు, సూర్యనారాయణ రెడ్డి, రమేష్ బాబుతో పాటు యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థకు ఎఫ్ఆర్ సిఏ రెన్యూవల్‌కు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పేదరిక నిర్మూలన ధ్యేయంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 56 ఏళ్లుగా విశేష సేవలు అందిస్తున్న ఆర్డిటి సమస్యకు విదేశీ నిధుల రాకుండా ఎఫ్ ఆర్ సి ఏ నిలుపుదల చేయడం అన్యాయమని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రంతో చర్చించి వెంటనే ఎఫ్ ఆర్ సి ఏ రెన్యువల్ చేయాలని నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని ఫెర్రర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్డిటి సంస్థ గత 56 సంవత్సరాలుగా విద్య,వైద్య,మహిళా సాధికారత, వికలాంగులు,క్రీడలు, ఇల్లు నిర్మాణం,మొదలైన రంగాల్లో విశేష సేవలు అందిస్తూ పేదల జీవితాల్లో నింపుతుందని కొనియాడారు.ప్రతి ఒక్కరు ఆర్డిటి సంస్థను కాపాడుకోవడానికి ముందుకు రావాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఆర్డిటి సంస్థను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు, ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోలూరు బండారు కుల్లాయప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి, సీనియర్ నాయకులు సింగనమల్ల పాండురంగయ్య,భాను, లింగమయ్య, కృష్ణాపురం బాబు, తిప్పేస్వామి, హరీష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘాలకు 80శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో కిసాన్ డ్రోన్ పథకం కింద ప్రభుత్వం 80 శాతం రాయితీ పై రైతు సంఘానికి డ్రోన్ అందచేయనున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.ఈసందర్బంగా ఏఓ మాట్లాడుతూ డ్రోన్ పూర్తి ధర రూ.10 లక్షలని తెలియజేశారు.గ్రామంలోని 5 లేదా 6 మంది రైతులు ఒక సంఘంగా ఏర్పడి,సంఘంలోని ఒక సభ్యుడు డ్రోన్ పైలట్ గా ఉంటారని తెలియజేశారు.సంఘం తరుపున 5 లక్షల రూపాయలు బ్యాంకు లోన్ తీసుకోవాలని సూచించారు. లోన్ ద్వారా పొందిన 5లక్షలు మిగిలిన 5 లక్షలు కలిపి వారు మొత్తం 10 లక్షల రూపాయలు చెల్లించిన వారికీ డ్రోన్ అందచేస్తామని తెలిపారు.ఈ డ్రోన్ బ్యాటరీల సహాయంతో పనిచేస్తుందని తెలిపారు. డ్రోన్ పైలట్ గా ఉండదలచిన వ్యక్తి ఇంటర్మీడియట్ , డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు.డ్రోన్ పైలట్ వ్యక్తికి 10 రోజులు శిక్షణ ఇస్తారని తెలిపారు.కిసాన్ డ్రోన్ పొందిన సంఘం బాడుగ కి డ్రోన్ ద్వారా వివిధ పంటలకు పురుగు మందులు పిచికారీ చేయగలరు. డ్రోన్ ట్యాంక్ కెపాసిటీ 10-12 లీటర్లు ఉంటుందని అన్నారు.
ఆసక్తిగల రైతులు కిసాన్ డ్రోన్ పూర్తి వివరాల కోసం రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బంది ని సంప్రదించగలరని సూచించారు.

## వైయస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన వైసిపి నేతలు




శింగనమల,మేజర్ న్యూస్ :మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ మంత్రి శింగనమల వైసిపి సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి,పప్పూరు మధు రెడ్డి,ఫయాజ్ ,పూల ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్తగా శైలజానాథ్ ని నియమించినందుకు వారు వైయస్ జగన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వైయస్సార్ సిపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని వైయస్ జగన్ ఆదేశించారని శింగనమల నియోజకవర్గంలో వైసిపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు శైలజానాథ్ ఆధ్వర్యంలో ముందుకు వెళతామని తెలియజేశారు.

## పొడి దుక్కుల్లో విత్తనాలు చల్లడంవల్ల చాలా ప్రయోజనాలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : వర్షాకాలం ముందు దుక్కులలో పొడి విత్తనాలు చల్లడం ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని డి ఆర్ సి.ఏ డి ఏ సనావుల్లా , మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్ లు తెలిపారు. గురువారం మండల పరిధిలోని కొండ కింద తండాలో పలువురు రైతుల వ్యవసాయ పొలాలలో పరిశీలిం చడం జరిగింది. ప్రస్తుతం దుక్కులలో ఐదు రకాల ప్రధాన పంటలతో పాటు ఇరవై రకాల గింజల పంటలను దుక్కు లలో చల్లితే వాటి ప్రయోజనం ఎంతో ఉంటుందన్నారు. దీనివలన వర్షాకాలంలో దుక్కులు చేయడం వలన ఆ గింజలు మొలకలు ఎత్తి దుక్కులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి. కె సిబ్బంది, ఏ పీ సీఎన్ ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




# బుక్కపట్నంలో ఘనంగా మేడే

### - 8 గంటల పనిని కాపాడుకోవడమే నేటి 'మేడే' కర్తవ్యం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భగా సిఐటియు ఆధ్వర్యంలో బుక్కపట్నం లో అన్ని రంగాల ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం హాస్పిటల్ దగ్గర ఉన్న గనే నాయక్ స్తూపం దగ్గర సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా విద్యాశాఖ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జేఏసీ జిల్లా కమిటీ అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ 8 గంటల పనికై పోరాడి అమరులైన వారి స్ఫూర్తిని కొనసాగించడానికి దీక్షా దినంగా నిర్వహించుకునే 'మేడే'కి ఈ దఫా ప్రత్యేకత ఉంది. ఏ పని గంటల కోసం బలిదానాలు జరిగాయో, ఎందుకోసం ప్రపంచమంతా అట్టుడికిపోయిందో... తిరిగి నాటి పరిస్థితులను మన దేశంలో సృష్టించడానికి పాలకులు. 8 గంటల పని విధానం రద్దుచేసి రోజుకు 12 గంటల నుంచి 15 గంటల పనిని చట్టబద్ధం చేయడానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూనుకొంది అని అన్నారు. అందులో భాగంగా కార్మిక చట్టాలను హరించి లేబర్ కోడ్ ల అమలును ఈ ఏడాది నుంచి అమల్లోకి తేవడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కావున ఈ పరిస్థితిని అర్థం చేసుకొని అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.
ఎన్జీవో సంఘం జిల్లా నాయకులు లింగా రాంమోహన్ మాట్లాడుతూ రోజుకు 8 గంటల పని మాత్రమేనని చట్టాలు చెబుతున్నా , యాజమాన్యాలు లెక్కచేయకుండా 12 నుంచి 15 గంటలు పని చేయిస్తున్నారు. రోజుకు 12 గంటలు పనిచేయించవచ్చని చట్టమే చెబితే యాజమాన్యాలు మరింత రెచ్చిపోయి కార్మికులను మరింత శ్రమ దోపిడీకి గురి చేస్తారన్నారు. సిఐటియు జిల్లా నాయకులు బ్యాళ్ల అంజి మాట్లాడుతూ పని గంటల పెంపును, లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు ఇప్పటికే పిలుపునిచ్చాయి అని తెలిపారు. పనిగంటలు పెంచడం వల్ల కార్మికుల సమర్థత, నాణ్యత దెబ్బతింటాయని, దేహానికి విశ్రాంతి తప్పనిసరి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ కూడా ఇదివరకే చెప్పారన్నారు. కావున ఇప్పటికైనా ఇలాంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ , అంకె ముత్యాలప్ప అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగమణి ,హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.




## మళ్లీ అధికారం అంటూ జగన్మోహన్ రెడ్డి భ్రమలో ఉన్నారు

- రానున్న రోజుల్లో కదిరి నియోజకవర్గం అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర అభివృద్ధి నే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం
- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : మూడు రాజధానుల నిర్మిస్తామని పేర్కొని, కానీ ఒక రాజధాని కూడా నిర్మించలేకపో యాడని, మళ్లీ అధికారంలోకి వస్తామంటూ జగన్మో హన్ రెడ్డి భ్రమ లో ఉన్నాడని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. గురువారం పట్టణంలోని 27, 28 వార్డులలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎంతో తెలివైన వారి ని, ఏమో చేస్తారని అధికారం ఇచ్చారని కానీ, జగన్మో హన్ రెడ్డి పాలనలో దేశం నెవ్వర పోయేలా వ్యవస్థలను కుప్పకూల్చినట్లు విమర్శించారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యపానం వ్యాపారం చేశాడని విమర్శించారు. మద్య కుంభకోణం నుంచి బయటపడే పరిస్థితి లేదని, మద్యం సిండికేట్ నడిపిన ఘనత జగన్ దే అన్నారు. సారా పేరుతో రంగనీల్లను విక్రయించి ప్రజల జీవితాలతో చెలగాటమాడాడని మండిపడ్డారు. వచ్చే 15 సంవత్సరాలు ప్రభుత్వమే అధికారం లో ఉంటుందని తెలిపారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, తప్పు డు కార్యక్రమాలకు అంతం పలకాలని సూచించారు. పరిపాలన చైతకాని వారు చేస్తే ఎలా ఉంటుందో జగన్మోహన్ రెడ్డి పాలన చూస్తే అర్థమవుతుందని, పరిపాలన దక్షత అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ఎలా ఉందో ప్రజలు గమనించారని తెలిపారు. వచ్చే రోజుల్లో కదిరి పట్టణంతోపాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని పాలన ఎలా ఉంటుం దో ప్రజలందరికీ వివరిస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం అని తెలిపారు. రాష్ట్ర దేశ చరిత్రలోనే పరిపాలన దక్షిత కలిగిన మహా నాయకుడుగా ముఖ్య మంత్రి చంద్రబాబు ఉన్నారని, దేశ చరిత్రలో నిలిచిపో తారన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు పర్వీన్ భాను, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## డాక్టర్ శంకరప్ప సేవలు మరువలేనివి.



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం నాయకులు, డాక్టర్ శంకరప్ప చేసిన సేవలు మరువలేనివని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్ళ కుంట క్రాస్ లో డాక్టర్ శంకరప్ప 17 వర్ధంతి సందర్భంగా ఆమె శంకరప్ప కుటుంబ సభ్యులతో కలిసి సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకరప్ప సేవలను కొనియాడారు. అనంతరం టిడిపి నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. శంకరప్ప వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంకరప్ప బావమరిది విశ్వనాథ్, పట్టణ టీడీపీ కన్వీనర్ రామాంజనేయులు , రూరల్ మండల కన్వీనర్ విజయ్ కుమార్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి ,టీడీపీ యువ నాయకులు రామారావు, లక్ష్మీపతి శ్రీరామ్ రెడ్డి, కొత్తచెరువు టిడిపి సీనియర్ నాయకులు సాలక్ గారి శ్రీనివాసులు ,పుల్లప్ప ,ఓబులేసు ,విజయ్, చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, లెక్కల గోపాల్ , ముమ్మినేని వెంకటరాముడు , సర్పంచు చిన్న పెద్దన్న ,పై పల్లి శ్రీధర్ ,బద్రి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా యువజన కార్యదర్శిగా హిర్దే హల్ మంజునాథ్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని హిర్దే హల్ గ్రామానికి చెందిన మంజునాథ్ ను అనంతపురం జిల్లా వై ఎస్ ఆర్ సి పి యువజన విభాగం కార్యదర్శి గా ఎన్నుకొన్న టువంటి వైయస్ఆర్‌సిపి అద్యక్షుల కు జగన్ మోహన్ రెడ్డి కి జిల్లా అద్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి రాయదుర్గం వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి కి యువనాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి అన్న కు డి.హీరేహాళ్ మండలం కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి దన్యవాదములు నాపై నమ్మకముంచి జిల్లా స్థానమునందు కల్పించినందుకు పార్టీ భాలోపేతానికి నావంతు కృషి చేస్తాను అని తెలిపారు.

## వైసీపీ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా పుట్లూరు ప్రభాకర్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా వైసీపీ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా పుట్లూరు ప్రభాకర్ ను వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా పుట్లూరు ప్రభాకర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వైసీపీ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన అనంతపురం వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రిస్టియన్ సమస్యల పరిష్కారానికి, క్రిస్టియన్ల అభివృద్ధికి తాను చేసిన సేవలకు గాను .. తనను గుర్తించి అనంతపురం క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించారని పుట్లూరు ప్రభాకర్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా క్రిస్టియన్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తన పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. పాస్టర్ల సంక్షేమం కోసం, క్రిస్టియన్ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తాను ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తానని పుట్లూరు ప్రభాకర్ ప్రకటించారు.

## వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా రమేష్



కూడేరు, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం వైసీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా రమేష్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్దపీట వేసేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డికి, అదేవిధంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి, యువ నాయకలు వై.ప్రణయ్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.

## ఏకలవ్య పాఠశాలలో సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

తనకల్లు, మేజర్ న్యూస్: మండలంలోని గేమే నాయక్ తాండా కు చెందిన భువనేశ్వర్ నాయక్ 6వ తరగతికి కేంద్రప్రభుత్వ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఏకలవ్య పాఠశాలలో సీటు సాధించాడు.గత నెలలో నిర్వహించిన పోటీ పరీక్షలో ఉత్తీర్ణు డైనట్లు విద్యార్థి తల్లి దండ్రులు జనార్ధన్ నాయక్, నిర్మల తెలి పారు. తమ కుమారుడికి విశాఖపట్నం జిల్లాలో సీటు వచ్చిందని, అయితే ఈ పాఠశాల చాలా దూరంగా వుండడంతో ఎంఎల్ఏ కంది కుంట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడం తో తిరుపతి జిల్లాలోకి మార్పిస్తానని చెప్పి నట్లు జనార్ధన్ నాయక్ తెలిపాడు. తమ అబ్బాయికి సీటు రావడానికి గతంలో మా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గా పనిచేసిన మురళీ, చూపిన శ్రద్ధ వల్లే ఈ సీటు సాధించాడని వారు తెలిపారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డిని సన్మానించిన ట్రేడ్ యూనియన్ కమిటీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన వైయస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగం కమిటీ నియమించిన సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ట్రేడ్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన అనంతపురం జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కే ఓబిరెడ్డి ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసినేని నరేష్మ నూతన కమిటీ సభ్యులు మరియు వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొర్రపాడు కొర్రపాడు హుస్సేన్ పీరా సంపంగి రామాంజనేయులు, రాజా రత్నమూర్తి తదితరులు పాల్గొన్నారు...

## వైసిపి ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా మంగా ప్రదీప్



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం స్థానిక పరిధిలోని కలగళ్ల గ్రామానికి చెందిన మంగా ప్రదీప్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి సూచన మేరకు ఉరవకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా మంగా ప్రదీప్ నియమితులయ్యారు. ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా నన్ను ఎన్నుకున్నందుకు వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి మరియు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మైత్రియ ఎలక్ట్రికల్స్ పంప్స్ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు

### - ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి రెడ్డి

తాడిపత్రి మేయర్ న్యూస్ :మైత్రియ ఎలక్ట్రికల్స్ పంప్స్ సంస్థ ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తి తీర్చేందుకు సంస్థ అధినేత వెన్నపూస మల్లికార్జున రెడ్డి గురువారం తాడిపత్రి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రాలు ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలకు నీరు అందించి ప్రజల దాహాన్ని తీర్చారు. ఆయన మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం వెన్నపూస మల్లికార్జున్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## బాల్యవివాహాలపై రెడ్స్ సంస్థ అవగాహన

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరు కృషి చేయాలని రెడ్స్ సంస్థ సి ఎస్ డబ్ల్యు ఎం అంజలి అధ్యక్షతన బుక్కపట్నం మండల కేంద్రం లొ ప్రజలకు బాల్య విహాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు . బాల్యవివాహ వ్యవస్థకు నేను వ్యతిరేకిని ఎట్టి పరిస్థితుల్లో గుడిలో గాని చర్చిలో గాని మసీదులో గాని నా గ్రామంలో కానీ నా ప్రాంతంలో గాని నా జిల్లాలో గాని బాల్య వివాహం జరగకుండా చూస్తానని ఎవరైనా బాల్యవివాహం తలపెడితే ఆ సమాచారాన్ని సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు తెలియపరుస్తానని నా గ్రామాన్ని బాల్య వివాహరహిత గ్రామంగా తయారు చేస్తానని నిండు మనసుతో ప్రతిజ్ఞ చేస్తున్నానని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. రెడ్స్ సంస్థ మండల కోఆర్డినేటర్ పి శ్రీదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురవుతారని కుటుంబం




చిన్నాభిన్నం అవుతుందన్నారు బాలవివాహాలను ప్రోత్సహిస్తే చట్టరీత్యా తల్లితండ్రులు బంధువులపై రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానాకు శిక్షారుతులవుతారని తల్లిదండ్రుల అవగాహన కలిగి ఉండి తమ పిల్లలను బాగా చదివించి ప్రయోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పోలీసు సిబ్బంది పిల్లల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం






అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంకల్పంతో నెలరోజుల పాటు పోలీసు పిల్లల కోసం నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ కోచింగు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక పోలీసు ఇండోర్ స్టేడియంలో ఉచిత సమ్మర్ కోచింగు క్యాంపులో భాగంగా చెస్ , షటిల్ , పియానో, డ్రాయింగ్ హ్యాండ్ రైటింగ్ ...లను అదనపు ఎస్పీ ప్రారంభించారు. పిల్లల శారీరక, మానసిక సామాజిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా పిల్లలకు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు , విద్యా సంబంధిత అంశాలను ఈ క్యాంపులు అందిస్తాయని అదనపు ఎస్పీ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా. .పిల్లలకు వేసవి సెలవులను ఆసక్తికరంగా గడిపే అవకాశం లభిస్తుంది. ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్ , టూటౌన్ సి.ఐ శ్రీకాంత్, ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, వివిధ క్రీడలు ఆటలకు సంబంధించిన పలువురు కోచ్ లు, పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు సిబ్బంది, పోలీసు సిబ్బంది పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## మురళికి వాణిజ్యశాస్త్రంలో వైవీయూ డాక్టరేట్

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో చేనేత కార్మికుల జీవితాలపై అధ్యయనం చేసిన యోగి వేమన యూనివర్శిటీ వాణిజ్య శాస్త్ర విభాగ రీసెర్చ్ స్కాలర్ ఎం. మురళి కి డాక్టరేట్ (పీహెచ్‌డీ) లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో చేనేత కార్మికుల సంక్లిష్టత ,సవాళ్లు అన్వేణ– ఒక అధ్యయనం ( ఏ స్టడీ ఆఫ్ ఎక్స్ ఫ్లోరింగ్ ద కాంప్లెక్సిటీస్ అంటే ఛాలెంజెస్ ఆఫ్ హ్యాండ్లూమ్ వీవర్స్ ఇన్ అనంతపూర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్) అనే అంశంపై వాణిజ్య శాస్త్ర శాఖ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి విశ్వవిద్యాలయానికి సమర్పించారు. నిపుణుల బృందం అధ్యయనం చేసి ఈయన సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ నిర్ధారించారు. ఈ మేరకు ఎం మురళికి యోగివేమన విశ్వ విద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ప్రొ.కె.ఎస్.వి. కృష్ణారావు డాక్టరేట్ ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. ఎం. మురళి విద్యా పరిశోధనలకు విలువైన కృషి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి



సిలబస్ అనుసరించి బీకాం బీబీఏ విద్యార్థుల కోసం వివిధ టెక్స్ట్ బుక్ లలో 8 అధ్యాయాలను ఈయన రాశారు. మురళి రాసిన పరిశోధన పత్రాలు ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. అనంతపురంలోని శ్రీ సాయిబాబా జాతీయ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.ఎం.మురళి కి డాక్టరేట్ లభించడం పట్ల ,కలశాల కరస్పాండెంట్,పి ఎల్ ఎన్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ నిర్మలమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ సరిత, ఆరిఫ్ బాషా డాక్టర్ రామకృష్ణ, అధ్యాపకులు, సహచర స్కాలర్లు అభినందించారు.



## కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ కార్యదర్శి ఆర్‌జి పవిత్ర

మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలో గల ఎన్టీఆర్ సర్కిల్ నందు కార్మిక దినోత్సవం సందర్భంగా..కార్మికులతో పాటు తాలూకా సిపిఐ కార్యదర్శి ఆర్,జి,పవిత్ర సిపిఐ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ..ప్రపంచవ్యాప్తంగా మే ఒకటవ తేదీన కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారు ప్రపంచవ్యాప్తంగా కార్మికులు చేసే పనిని అభినందించడం గౌరవించడం ఈ మేడే యొక్క ఉద్దేశం. 19వ శతాబ్దంలో కార్మికులు ఎదుర్కొన్న తీవ్రమైన పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల జ్ఞాపకార్థంగా ఈరోజును జరుపుకుంటాము అప్పట్లో కార్మికులు రోజుకు 12 గంటల పైనే పనిచేయాల్సి వచ్చేది తక్కువ జీతాలు. వర్క్ ప్లేస్ లో కనీస సౌకర్యాలు కూడా ఉండేవి కావు ఈ పరిస్థితులను మార్చడానికి కార్మికులు సమ్మెలు నిరసనలు పెద్ద ఎత్తున చేపట్టారు అంతేకాకుండా భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టిందే కార్మికుల కోసం కార్మికుల కృషితోనే అభివృద్ధి జరుగుతుందని మే డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్మికులు సన్న అంజప్ప, రామంజప్ప, రత్నమ్మ, గాయత్రి, ఈశ్వరమ్మ, మారుతి, రామాంజనేయులు, మద్దిలేటప్ప, గంగమ్మ, భారతి, అంజనమ్మ, శాంతమ్మ, అనసూయమ్మ పాల్గొన్నారు.

## భర్త చనిపోయిన వెంటనే భార్యకు పింఛను



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుబ అశ్వత్తప్ప 15 రోజుల క్రితం మృతి చెందాడు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి విషయాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితిమ్మ దృష్టికి తీసుకువెళ్లి 15 రోజులకే కురుబ వెంకట లక్ష్మమ్మకు గురువారం ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేశారు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అందించే సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఆరేడు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేసే పద్ధతికి స్వస్తి పలికింది. ఇప్పటికే పింఛన్ తీసుకుంటున్న భర్త మరణిస్తే వెంటనే భార్యకు ఫించన్ మంజూరుకు నిర్ణయం తీసుకుంది. దీనిని స్పౌజ్ క్యాటగిరీగా గుర్తిస్తూ పెన్షన్ మంజూరు చేస్తుంది. సీఎం చంద్రబాబు గత ఏడాది నవంబరు 1న శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా స్పౌజ్ క్యాటగిరీ కింద ఎప్పటికప్పుడు వితంతువులకు పింఛను మంజూరు చేస్తామని ప్రకటించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలరెడ్డి మంజునాథ్ మంజు హరికుమార్ బూత్ ఇంచార్జ్ శివప్ప లక్ష్మీనారాయణ వాల్మీకి అశోక్ రాజశేఖర్ మంజునాథ్ హరి చాందు గోపాల్ శంకరప్ప జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

### - కార్మికు చట్టాల రూపకర్త అంబేద్కర్‌కు ఘన నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రపంచ కార్మిక దినోత్సవం ( మేడే) ను ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి అసోసియేషన్ నాయకులు, కార్మికులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ కార్మికులకు కనీస హక్కులు, కనీస వేతనం 8 గంటలు పని , మహిళలకు ప్రత్యేక బెనిఫిట్స్, ఈఎస్ఐ తదితర వాటిని అంబేద్కర్ చట్టాల రూపంలో కార్మికులకు అందించిన మహానుభావుడని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడి సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు సి వెంకటేశులు,ఎం కుల్లయప్ప,కార్యదర్శి ఎస్ వెంకటేశు లు,ట్రెజరర్ ఎం ఓబులేసు, బీసీ చిరంజీవి, సహాయ కార్యదర్శి పి జోసెఫ్,రాయుడు, రామంజి, బాలు, మధు, ట్రెజరీ కుల్లాయప్ప, ప్రతాప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శత జయంత్యోత్సవాల నాటికి సుందర పట్టణంగా ముస్తాబు చేద్దాం...



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి పూర్వ వైభవం తీసుకొద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వ అధికారులకు సూచించారు. సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల వేడుకల ఏర్పాట్లపై, పుట్టపర్తి నగర అభివృద్ధి పనులపై గురువారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి సుందరీకరణ పనులపై కాకినాడ నుంచి వచ్చిన ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్ ,టూరిజం జిల్లా అధికారి నరసయ్య, ఇంచార్జి తహసిల్దార్ కళ్యాణ్ ,ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి,డిఈ గంగాధర్,ఆర్ డబ్ల్యూఎస్, మున్సిపల్ కమిషనర్ తో పాటు ఇతర అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర సమీక్ష నిర్వహించారు. ముందుగా ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్ తో అభివృద్ధి పనుల డిపిఆర్ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు.ఈ ఏడాది నవంబర్ 23న జరిగే బాబా శతజయంతోత్సవాల నాటికి పుట్టపర్తి నగరంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తెలిపారు. 105 కోట్లతో చిత్రావతి రోడ్డు విస్తరణతో పాటు నదీ పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులు త్వరగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో సుమారు 167 కోట్లతో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అది త్వరగా మంజూరు అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు. పుట్టపర్తి నగర ప్రధాన రహదారులతో పాటు పుట్టపర్తికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రహదారులన్నీ అందంగా తీర్చిదిద్దే విధంగా అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి వాటికి అవసరమయ్యే నిధుల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ సహకారంతో బాబా శతజయంతి వేడుకలకు పుట్టపర్తి నగర అభివృద్ధితో పాటు వివిధ అభివృద్ధి పనులు త్వరగా జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. శిల్పారామంలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటుతో పాటు మున్సిపల్ పరిధిలోని పుడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న 14 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుట్టపర్తిని బెంగళూరు గ్రీన్ సిటీ తరహాలో హాబీబియా మొక్కలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. సత్యసాయి ట్రస్టు సహకారంతో పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులపై మహాత్ముల విగ్రహాల ఏర్పాటు ,ఇండోర్ స్టేడియం, మ్యూజియం, అదనపు మరుగుదొడ్లు, త్రాగునీరు ఏర్పాటుకు ఆయా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిపాదనలు పంపాలని కోరారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక సాధించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి నగరమంతా సోలార్ తో విద్యుత్ వెలుగులో ప్రత్యేక లైటింగ్ తో రంగురంగుల నగరంగా తీర్చిదిద్దే విధంగా చూడాలన్నారు. చిత్రావతి చెక్ డ్యాం నింపడానికి బుక్కపట్నం చెరువు నుంచి నీటిని సరఫరా చేయడానికి రూ.3కోట్లతో నీటి ఎత్తిపోతల పథకం అమలుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆ శాఖ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఆయా శాఖల సమన్వయంతో నిధులు మంజూరుకు డిపిఆర్ ప్రాజెక్టు తయారు చేయాలని ఇరిగేషన్, టూరిజం, మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అంతకుముందు పుట్టపర్తి చిత్రావతి రోడ్డు చెక్ డ్యాం,హారతి ఘాట్ వద్ద నదీ పరివాహక ప్రాంతాలను ఎమ్మెల్యేతో పాటు అధికారులు పరిశీలించారు. గోదావరి పుష్కరాలు తరహాలో స్నానపు ఘట్టాలు మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పుట్టపర్తిలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం తో నిండి ఉండి అపరిశుభ్రంగా ఉందని ఇలా లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. చిత్రావతి రోడ్డు విస్తరణ చేస్తున్నందున ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇరిగేషన్ భూమిని ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారందరికీ నోటీసులు ఇచ్చి వాటిని త్వరగా తొలగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## వాడవాడలా ఘనంగా 'మే' డే వేడుకలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు సిపిఎం పార్టీ సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా జండా ఆవిష్కరణ చేస్తూ ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ. కనీస వేతనం పెంచాలని విద్యా వైద్యం గుర్తింపు కార్డులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయించుకోవాలన్నారు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి రైతు సంఘం మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి యాదవ్ మండల నాయకులు సుధీర్ రెడ్డి ఆదినారాయణ మల్లికార్జున లక్ష్మీనారాయణ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## కార్మికుల కోసం పుట్టిందే కమ్యూనిస్టు పార్టీ

### - సిపిఐ కార్యదర్శి ఆర్ జి పవిత్ర



మడకశిర, మేజర్ న్యూస్: : కార్మికుల నిరంతర శ్రమతోనే దేశాభివృద్ధి సాధ్యమ వుతుందని సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి పవిత్ర తెలిపా రు. గురువారం స్థానిక పట్టణంలోని ఎన్ టీ ఆర్ సర్కిల్ లో మేడేను పురస్కరించుకొని సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ జి పవిత్ర మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థ అయినా ప్రైవేటు సంస్థ అయినా గాని కార్మికుల కృషితోనే అభివృద్ధి చెందుతుందని తద్వారా దేశాభివృద్ధి సైతం జరుగుతుందన్నారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించే కార్మికుల పట్ల చిన్న చూపు చూడటం సరికాదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలతో సతమతమవుతున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని కనీస వేతనాలను పెంచాలని అదేవిధంగా కార్మికులకు పటిష్టమైన కార్మిక చట్టాలను తీసుకురావాలనన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టిందే కార్మికుల కోసమని కార్మికులకు ఎక్కడ కష్టం వస్తే ఎర్ర జెండా అక్కడ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో సన్న అంజప్ప, రామాంజప్ప, రత్నమ్మ,గాయత్రి ,ఈశ్వరమ్మ, మారుతీ, రామాంజనేయులు, మద్దిలేటప్ప, గంగమ్మ, భారతి, అంజినమ్మ, శాంతమ్మ, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి టిడిపి యువనేత పరిటాల సిద్ధార్థ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీ పరిధిలోని యాదవ సాధికారత కమిటీ రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు బిల్లే నాగరాజు నూతన



గృహప్రవేశం, శ్రీ సాయి లక్ష్మి హ్యాండ్లూమ్స్ షాపును టిడిపి యువ నేత పరిటాల సిద్ధార్థ బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ వ్యాపారంలో రాణించాలంటే... కస్టమర్ల మన్ననలు ముఖ్యమని, వారి ఆదరణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.